


నవభూమి
హైదరాబాద్
24 జులై,2025 గురువారం|పేజీలు:10
www.epaper.navabhoomi.in


# 42శాతం బీసీ రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలు

## తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టీకరణ



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 23:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో తెలంగాణలో స్థానిక ఎన్నికలు నిర్వహించేందుకు కృతనిశ్చయంతో ఉన్నామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైకోర్టు సైతం 90 రోజుల్లో (సెప్టెంబరు నెలాఖరులోగా) స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలని, 30 రోజుల్లో (జులై నెలాఖరులోగా) రిజర్వేషన్లు ఖరారు చేయాలని ఆదేశించిందన్నారు. ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బుధవారం విలేకరులతో మాట్లాడారు. బీసీలకు విద్యా, ఉపాధి రంగాల్లో రిజర్వేషన్లు, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించి తెలంగాణ శాసనసభ పూర్తిస్థాయిలో చర్చించి ఆమోదించిన రెండు బిల్లులను ఆమోదించడంలో కేంద్ర ప్రభుత్వం తాత్సారం చేస్తోందని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రెండు బిల్లుల ఆమోదానికి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున్ ఖర్గేలను గురువారం ఉదయం కలిసి తెలంగాణ ప్రభత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కుల సర్వే జరిపిన తీరు, రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన విధానాలను వివరిస్తామని తెలిపారు. సాయంత్రం కాంగ్రెస్ లోక్‌సభ, రాజ్యసభ సభ్యులకు ఈ అంశాన్ని వివరిస్తామని సీఎం వెల్లడించారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే తెలంగాణ ప్రభుత్వం చేసిన రెండు బిల్లుల ఆమోదానికి పట్టుపడతామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించి తెలంగాణ శాసనసభలో బీజేపీ, బీఆర్ఎస్, సీపీఐ, ఎంఐఎం మద్దతు పలికాయని సీఎం గుర్తుచేశారు. బీసీలకు రిజర్వేషన్లను అడ్డుకునేందుకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, సంజయ్ ముస్లింలను సాకుగా చూపుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సొంత రాష్ట్రం గుజరాత్, ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న ఉత్తరప్రదేశ్, ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయం ఉన్న మహారాష్ట్రలోనూ ముస్లింలకు రిజర్వేషన్లు అమలవుతున్నాయని... బీజేపీ నేతలకు దమ్ముంటే ఆ రాష్ట్రాల్లో ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామని ప్రకటించాలని సీఎం సవాల్ విసిరారు. గుజరాత్‌లో ముస్లింలకు రిజర్వేషన్లు అమలవుతున్నాయని... ఇక ముందు అమలు చేస్తామని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ఒక ఇంటర్వ్యూలో చెప్పిన విషయాన్ని ప్రస్తావిస్తూ, బీజేపీ నేతలు అందుకు ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తారా అని సీఎం ప్రశ్నించారు. తెలంగాణలో సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్యా, రాజకీయ మరియు కుల సర్వే ప్రక్రియను 2024, ఫిబ్రవరి 4న మొదలు పెట్టి 2025, ఫిబ్రవరి 4వ తేదీ నాటికి పూర్తి చేసి శాసనసభలోనూ ఆమోదించామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అందుకే తెలంగాణలో ఫిబ్రవరి 4ను సామాజిక న్యాయ దినోత్సవంగా (సోషల్ జస్టిస్ డే) జరుపుతున్నామని తెలిపారు. ఈ సర్వేలో తెలంగాణలో 3.55 కోట్ల మంది వివరాలు సేకరించామని సీఎం పేర్కొన్నారు. సర్వే వివరాలను శాసనసభ ముందుంచామని... దాని ప్రకారం 56.4 శాతం బీసీలు, 17.45 శాతం ఎస్సీలు, 10.08 శాతం ఎస్టీలు, 10.09 శాతం ఉన్నత వర్గాల వారు ఉన్నారని సీఎం చెప్పారు. తెలంగాణలో 3.09 శాతం మంది తాము ఏ కులానికి చెందమని ప్రకటించారని.. తెలంగాణలో ఇదో కొత్త పరిణామమని అన్నారు. సర్వే వివరాలను స్వతంత్ర నిపుణుల సలహా కమిటీకి ఇచ్చామని, వారు దానిపై చర్చించి నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించారని ముఖ్యమంత్రి తెలిపారు. ఆ నివేదికను మంత్రివర్గంలో చర్చించి శాసనసభలో ప్రవేశపెడతామని వెల్లడించారు. సర్వే చేసినప్పటికీ వ్యక్తిగత వివరాలు వెల్లడించకూదని... అది వ్యక్తిగత డేటా ప్రైవసీ యాక్ట్‌కు విరుద్ధమని సీఎం ఓ ప్రశ్నకు సమాధానమిచ్చారు. కుల గణన విషయంలో తెలంగాణ ప్రభుత్వం దేశానికి రోల్‌మోడల్‌గా నిలిచిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కుల గణన చేపట్టమని సుప్రీంకోర్టుకు అఫిడవిట్ సమర్పించిన బీజేపీ ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం కుల గణన చేపట్టాక తమను అనుసరిస్తూ కుల గణనకు గెజిట్ విడుదల చేసిందన్నారు.. తెలంగాణ వేసిన రోడ్ మ్యాప్‌ను దేశవ్యాప్తంగా కుల గణన సేకరణకు కేంద్ర ప్రభుత్వం వినియోగించుకోవాలని సీఎం సూచించారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర చేపట్టిన రాహుల్ గాంధీ తాము అధికారంలోకి వస్తే కుల గణన చేపడతామని తెలంగాణలో ప్రకటించారని, ఆయన ప్రకటించినట్లుగానే తెలంగాణలో అధికారంలోకి రాగానే కుల గణన చేపట్టామని తెలిపారు. రాబోయే 2029 లోక్‌సభ ఎన్నికలు ఓబీసీ రిజర్వేషన్లకు లిట్మస్ టెస్ట్‌గా నిలుస్తాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. రైతు బిల్లుల రద్దు విషయంలోనూ తొలుత మొండికేసిన బీజేపీ ప్రభుత్వాన్ని మెడలు వంచి రద్దు చేయించామని... కుల గణన విషయంలో తమ మార్గంలో నడిచేలా చేశామని సీఎం తెలిపారు. ఈడబ్ల్యూఎస్ కు 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వడంతోనే 50 శాతం రిజర్వేషన్ల పరిమితి అంశం పక్కకు పోయిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

ఉప రాష్ట్రపతి పదవి తెలంగాణకు ఇవ్వా ఉప రాష్ట్రపతి జగ్ దీప్ ధన్‌ఖడ్ రాజీనామాకు కారణాలేమిటో తనకు తెలియదని, కానీ ఆ రాజీనామా దురదృష్టకరమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉప రాష్ట్రపతి పదవిని ఈదఫా తెలంగాణకు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఉప రాష్ట్రపతిగా ఉన్న తెలుగు వ్యక్తి వెంకయ్య నాయుడును రాష్ట్రపతి కాకుండా ఇంటికి పంపించారని, సికింద్రాబాద్ నుంచి గెలిచి కేంద్ర మంత్రిగా ఉన్న బీసీ నేత దత్తాత్రేయను గవర్నర్‌గా పంపి ఆ పదవిని కిషన్ రెడ్డికి ఇచ్చారని సీఎం అన్నారు. బీసీ నేతగా ఉన్న సంజయ్‌ను బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తొలగించి కిషన్ రెడ్డికి, ఆయన తర్వాత రాంచందర్‌రావుకు ఇచ్చారని, బీజేపీ బీసీలకు అన్యాయం చేసిందని సీఎం విమర్శించారు. దత్తాత్రేయ గవర్నర్ పదవీ కాలం కూడా ముగిసిపోయిందన్నారు. బీసీలకు చేసిన ఈ అన్యాయాన్ని సరిచేసుకునేందుకు దత్తాత్రేయకు ఉప రాష్ట్రపతి పదవి ఇస్తే బాగుంటుందని సీఎం అభిప్రాయపడ్డారు. అయితే ఉప రాష్ట్రపతి ఎన్నికలో అంతిమ నిర్ణయం కాంగ్రెస్ అధిష్టానానిదేనని, తనను అవకాశం ఉంటే దత్తాత్రేయకు మద్దతు ఇచ్చే విషయంలో ప్రయత్నం చేస్తానని సీఎం ఓ ప్రశ్నకు సమాధానం చెప్పారు. స్థానిక సంస్థల్లో ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేసే విషయాన్ని తీవ్రంగానే పరిశీలిస్తున్నామని మరో ప్రశ్నకు సీఎం రేవంత్ రెడ్డి బదులిచ్చారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు (బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ శాఖలు) షబ్బీర్ అలీ, హర్కార వేణుగోపాల రావు (ప్రొటోకాల్, ప్రజా సంబంధాలు), ఎంపీలు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్‌రెడ్డి, రామసహాయం రఘురామిరెడ్డి, పోరిక బలరాం నాయక్, కుందూరు రఘువీర్ రెడ్డి, గడ్డం వంశీ కృష్ణ, డాక్టర్ కడియం కావ్య, సురేశ్ షెట్కార్, అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీ మార్పిడి కేసులో మరో ఇద్దరి అరెస్టు



**హైదరాబాద్-నవభూమి:** రాష్ట్రంలో జరిగిన కిడ్నీ రాకెట్ కేసుకు సంబంధించి తాజాగా ఇద్దరు కీలక నిందితులను బుధవారం సీఐడీ అధికారులు అరెస్టు చేశారు. నిందితులు ప్రదీప్ కుమార్ గుప్తా, పవన్ కుమార్‌ను మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచామని సీఐడీ అదనపు డీజీ చారు సిన్హా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కేసులో ఇప్పటి వరకు 19 మందిని అరెస్టు చేశామని ఆమె చెప్పారు. హర్యానాలోని గుర్గావ్‌లో నివసించే ప్రదీప్ కుమార్ గుప్తా.. చండీగడ్, గుజరాత్, మహరాష్ట్రల్లో కిడ్నీ రోగులను గుర్తించేవాడన్నారు. వారికి తక్కువ ధరకే ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయిస్తామని నమ్మించి, హైదరాబాద్‌కు తీసుకుని వచ్చేవాడని చెప్పారు.

ఇక పవన్ కుమార్ తమిళనాడు నుంచి కిడ్నీ దాతలను రప్పించి.. వారికి ఇక్కడి వివిధ ఆసుపత్రుల్లో శస్త్ర చికిత్సలు చేయించేవారని ఆమె వివ రించారు. కిడ్నీ గ్రహీతల నుంచి నిందితులు రూ. 30 లక్షలు వసూలు చేసి.. చెరో రూ. 10 లక్షలు తీసుకునేవారని చారు సిన్హా తెలిపారు. ఇప్పటి వరకు ప్రదీప్ పది మందికి కిడ్నీ మార్పిడి ఆపరేషన్ చేయించాడని, వచ్చిన డబ్బుతో విలాసవంతమైన జీవితం గడిపేవాడని ఆమె అన్నారు.

# డబుల్ బెడ్‌రూం ఇప్పిస్తానని వసూళ్లు

### 83 మంది దగ్గర లక్ష చొప్పున వసూళ్లు బాధితుల ఫిర్యాదు.. నిందితుడి అరెస్టు









**కుత్బుల్లాపూర్ - జూలై 23:(నవభూమి ప్రతినిధి)**డబుల్ బెడ్ రూం ఇళ్ల కుంభకోణంలో నిందితుడిని జీడిమెట్ల పోలీసులుఅరెస్టుచేశారు. 14/07/2025న, జీడిమెట్ల గిరి నగర్ అధ్యక్షుడు తైలం రమేష్, తండ్రి కృష్ణయ్య జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌ను సంప్రదించి బోడిమి శెట్టి హరిబాబుపై ఫిర్యాదు చేశాడు. చింతల్‌లోని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లోఅసిస్టెంట్‌గా పనిచేస్తున్న హరిబాబు ప్రభుత్వ గృహనిర్మాణ పథకం కింద డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు ఇప్పిస్తానని హామీ ఇచ్చి తన నుండి ? 1,00,000/- వసూలు చేశాడని ఫిర్యాదుదారుడు తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. హరిబాబుఆడబ్బునుతిరిగిఇవ్వలేదు., తనను మోసం చేశాడు. మరో 83 మంది వ్యక్తులు ఇదే విధంగా మోసపోయారని, ఒక్కొక్కరు దాదాపు ? 1,00,000/- చెల్లించారని ఆయన ఆరోపించారు. సేకరించిన డబ్బుతో, హరిబాబు కుత్బుల్లాపూర్‌లోని రెడ్డి నగర్ కాలనీలో ఒక ఇల్లు నిర్మించుకుని ప్రస్తుతం అక్కడే నివసిస్తున్నాడని కూడా ఆరోపించించారు. ఫిర్యాదులోని విషయం ఆధారంగా, జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో తగిన చట్ట సెక్షన్ల కింద కేసు నమోదు చేయబడింది దర్యాప్తు జరుగుతోంది. దర్యాప్తులో భాగంగా, ఎనిమిదిమందిబాధితులవాంగ్మూలాలను నమోదు చేశారు వీడియో ఆధారాలను సేకరించారు, వాటిలో ఒక బాధితుడు హరిబాబుకు డబ్బును అందజేసే దృశ్యాలు కూడా ఉన్నాయి. ఈరోజు, నిందితుడు హరిబాబును అరెస్టు చేశారు. నేరం చేయడానికి ఉపయోగించిన ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని న్యాయస్థానంముందుహాజరుపరుస్తున్నారు. ఈ విషయంలో తదుపరి దర్యాప్తు జరుగుతోంది. బాలానగర్ ఏసీపీపి. నరేష్ రెడ్డి తెలిపారు.

## పరిహారం బండి ఊరేగింపులో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు పుప్పాల భాస్కర్



**కుత్బుల్లాపూర్ - జూలై 23:(నవభూమి ప్రతినిధి)**నియోజకవర్గ జీడిమెట్ల డివిజన్ పరిధిలోని జయరాం నగర్ లో తెలంగాణ రాష్ట్ర బోనాల పండుగ సందర్భంగా మన్నే నరేష్ ముదిరాజ్ వారి మిత్రబృందం ఏర్పాటు చేసిన పోచమ్మ తల్లి పలారం బండి ఊరేగింపుకార్యక్రమానికిముఖ్యఅతిథిగా 129 డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ పాల్గొని పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమనికి మల్లేష్ యాదవ్ ముకుందా రావు , తాటి రవి కుమార్ , డేవిడ్ బస్తీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎచ్ఎఎల్ కాలనీలో నూతన బస్ స్టాప్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ - జూలై 23:(నవభూమి ప్రతినిధి)**నియోజకవర్గం పరిధిలోని 125 గాజులరామారం డివిజన్ ఎచ్ఎఎల్ కాలనీలో కీ"శే శ్రీమతి దుందుముల్ల రాధమ్మ, కీ"శే శ్రీ లక్ష్మి నారాయణ రెడ్డి, శ్రీ దుందుముల్ల వెంకట రంగా రెడ్డి గార్ల జ్ఞాపకర్థంగా దుందుముల్ల ఇంద్రసేనారెడ్డి నిర్మించిన నూతన బస్ స్టాప్ ను మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిథిగా హాజరై తన చేతుల మీదిగా నూతన బస్ స్టాప్ ను ప్రారంభించారు..అనంతరం ఎచ్ఎఎల్ కాలనీవాసులకు, వృద్దులకు, విద్యార్థులకు అందరికిఅందుబాటులో ఈ నూతన బస్ స్టాప్ నిర్మించిన ఇంద్రసేనా రెడ్డి ని శాలువాతో సత్కారించి అభినందించారు.. ఈ కార్యక్రమంలో ఇంద్రసేనారెడ్డి, కెకెఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్, చిత్తరమ్మ ఆలయ చైర్మన్ కూన అంత్తయ్య గౌడ్, ఆర్.బాలరాజు, పి. మహేందర్ రెడ్డి, ఇంద్రసేన గుప్తా, డి.లక్ష్మీనారాయణ రెడ్డి, డి. ఎల్లారెడ్డి, డి. సంజీవ రెడ్డి,ఎం. సంజీవ రెడ్డి, గోవర్ధన్రెడ్డి,వెంకట్రెడ్డి,శ్రీరాములు,యాదగిరి, వేణుగోపాల్ రెడ్డి,వర్మ, యాంసాగర్, గౌరిశెట్టి శివ, హాఫీజ్ అలీ, ఆరిఫ్, నబి, డాన్ శీను, రమేష్, ఏశ్వంత్ రెడ్డి గార్లతో పాటు కాలానీవాసులు తదితరులు పాల్గొన్నారు..

## నూతన పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి



**పఠాన్‌చెరు - నవభూమి ప్రతినిధి:**-తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వెలిమలలో బీజేపీ నాయకులు వై. నరేందర్ రెడ్డి నూతన పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసారు. ఈ పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డితో కలిసి సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు శంషాబాద్ రాజు, రాజేందర్ రెడ్డి, ప్రవీణ్, తెల్లాపూర్ మున్సిపాలిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగు సారస్వత పరిషత్ తెలంగాణ శాఖ నూతన కార్యవర్గం ఏర్పాటు

- **అధ్యక్షులుగా కలిదిండి విశ్వనాథరాజు, ప్రధాన కార్యదర్శిగా చంద్రహాస్ ఇప్పలపల్లి**
- **భవిష్యత్ తరాలకు తెలుగు భాష గొప్పతనాన్ని అందించేందుకు పరిషత్ కట్టుబడి ఉంది**
- **నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన జాతీయ అధ్యక్షులు డాక్టర్ రాంప్రసాద్**



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 22:** తెలుగు భాషా, సాంస్కృతిక పరిరక్షణకు విశేష కృషి చేస్తున్న జాతీయ తెలుగు సారస్వత పరిషత్, తమ తెలంగాణ శాఖకు నూతన కార్యవర్గాన్ని ప్రకటించింది. ఈ వివరాలను జాతీయ తెలుగు సారస్వత పరిషత్ కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ రాంప్రసాద్ వెల్లడించారు. నూతన కార్యవర్గంలో అధ్యక్షులుగా కలిదిండి విశ్వనాథరాజు, కార్యనిర్వాహక అధ్యక్షులుగా కాసాని వీరేష్ ముదిరాజ్ నియమితులయ్యారు. ఉపాధ్యక్షులుగా విద్య వెంకట్, యోగేష్ ప్రభు, ప్రధాన కార్యదర్శిగా చంద్రహాస్ ఇప్పలపల్లి, సంయుక్త కార్యదర్శిగా మంకర రాజు (ప్రజ్ఞ రాజు), కోశాధికారిగా సుధీర్ కాలనాథభట్ల బాధ్యతలు స్వీకరించనున్నారు. కార్యదర్శులుగా మధుసూదన రాజు, శైలజ మిత్ర, ఇందుకూరి సూర్యప్రభ, ఆమంచి నాగ పరిమళ, వాసర వేణి పరుశురాం ఎంపికయ్యారు. కార్యనిర్వాహక కార్యదర్శులుగా నాంపల్లి వెంకట సాయి, ప్రచార కార్యదర్శులుగా యులుసాని మోహన్ కుమార్, డాక్టర్ ఏవీఆర్ మూర్తి వ్యవహరిస్తారు. కార్యవర్గ సభ్యులుగా ఆదినారాయణ, నారు (కార్టూనిస్ట్), వారణాసి రాంప్రసాద్, సముద్రాల కిరణ్ నియమితులయ్యారు.గౌరవ సలహాదారులుగా సీనియర్ జర్నలిస్ట్ హేమ సుందర రావు మంగళాపురపు, జర్నలిస్ట్ దుర్గం రవీందర్, పొత్తూరి శ్యామల రాజు, కమలాపురపు విఠల్ రావు తదితరులు సేవలందించనున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ రాంప్రసాద్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి సాహిత్య, సాంస్కృతిక సేవలో అనుభవం గల పలువురిని ఎంపిక చేసుకున్నామని తెలిపారు. తెలుగు సాహిత్యాన్ని సమర్థవంతంగా ప్రోత్సహించడంతో పాటు, భవిష్యత్ తరాలకు తెలుగు భాష గొప్పతనాన్ని అందించేందుకు పరిషత్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. తెలుగు భాషా ప్రచారానికి సంబంధించి త్వరలో పలు వినూత్న కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. నూతన కార్యవర్గ సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.



# బీసీలపై కాంగ్రెస్‌కు నిబద్ధత ఉన్నది

- **టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం**
- **బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై విమర్శల మోత**

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 23:** బీసీలపై కాంగ్రెస్ పార్టీకి నిబద్ధత లేదని బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు చేసిన వ్యాఖ్యలను టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం తీవ్రంగా ఖండించారు. గాంధీభవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ...బీఆర్ఎస్ మద్దతుతో గెలిచిన బీజేపీ ఎంపీలకు నిజంగా బీసీలపై ప్రేమ ఉంటే బీసీ బిల్లుకు మద్దతివ్వాలని డిమాండ్ చేశారు. బీజేపీ నేతలు తెలంగాణపై విషం చిమ్ముతున్నారన్నారు. బీఆర్ఎస్, బీజేపీ రెండు ముక్కులు ఒకే తాను వి అన్నారు. మోదీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం ను ఎప్పటి నుంచో ఇబ్బంది అవుతోందన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని బీజేపీ నాయకులకు విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీపై ఎవరూ ఉద్దేశపూర్వకంగా వ్యాఖ్యలు చేయటం తగదని డా. సత్యం అన్నారు. కేటీఆర్, బీఆర్ఎస్ నేతలపై తీవ్ర విమర్శలు కేటీఆర్‌పై ఘాటు విమర్శలు చేసిన డా. సత్యం, కేటీఆర్ కల్లు తగిన కోతిలా మాట్లాడుతున్నారన్నారని తీవ్రంగా విమర్శించారు. సొంత చెల్లెలు కవితే ఆయన మాట వినడం లేదన్నారు. కవిత చేసిన లిక్కర్ దందా దేశంలో ఎక్కడా జరగలేదన్నారు. హరీష్‌రావు, కేటీఆర్‌ల మాటలు చూస్తుంటే ఊసరవెల్లిలు కూడా సిగ్గుపడతాయి అన్నారు. సీఎం పదవిపై కేటీఆర్ వాడుతున్న భాషను సరిచేసుకోవాలని, కేసీఆర్ కుటుంబ కలహాలే రాష్ట్రంలోని రాజకీయ అస్థిరతకు కా ర ణ వ ు వు త ు న్నా య ు ని విమర్శించారు. రేవంత్ రెడ్డి పోరాట యోధుడు అన్నారు. ఫ్లైట్ మోడ్‌లో ఉన్నట్లు కవిత అంటున్నారని , కానీ రేవంత్ అనేక సార్లు అభివృద్ధి కోసం ఢిల్లీకి వెళ్తున్నారన్నారు. అవినీతి సొమ్ముతో కొనుక్కున్న ప్రైవేట్ ఫ్లైట్‌లో కాదన్నారు. 18 ఏళ్లలో జాతీయ పార్టీకి అధ్యక్షుడై, ముఖ్యమంత్రిగా ఎదిగిన వ్యక్తి రేవంత్ రెడ్డి అన్నారు. యువత ఆయనను చూసి రాజకీయాల్లోకి వస్తున్నారని, ఆయన యూత్ ఐకాన్ అని పేర్కొన్నారు. పది ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతులకు, బీసీలకు ఏమి చేశారు? గత్యంతరంలేని స్థితికి వచ్చారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును మిడిమిడి జ్ఞానంతో కట్టారన్నారు. ఇప్పుడు ఆ ఘనత తమదని ఎవ్వరూ చెప్పుకోవడంలేదన్నారు. రాష్ట్ర ఆర్థిక వెసులుబాటుల వల్ల కొన్ని పథకాల అమలు ఆలస్యం అయిందని, త్వరలోనే అన్ని పథకాలు అమలు అవుతాయని తెలిపారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే వారి విషయంలో బీసీ సంఘాల నాయకులే స్పందించాలని కోరుతున్నాం అని డా. సత్యం శ్రీరంగం స్పష్టం చేశారు.



# బోనాల పండుగకు విశ్వవ్యాప్త గుర్తింపు

- **తొట్టెల ఊరేగింపులో పాల్గొన్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్**



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 23 :** తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండుగకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభించిందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇంచార్జి బండి రమేష్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బోనాల ఉత్సవాలను గతంలో కంటే మరింత అద్భుతంగా నిర్వహించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశంసించారు. అల్లాపూర్ డివిజన్‌లోని శ్రీ వివేకానందనగర్‌లో పోతుగంటి సుధాకర్ ఆధ్వర్యంలో అమ్మవారి సేన ఏర్పాటు చేసిన తొట్టెల మహోత్సవంలో బండి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శ్రీ నల్లపోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి, సీనియర్ నాయకులు మస్తాన్ రెడ్డి తో కలిసి తొట్టెల ఊరేగింపులో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి సేన సభ్యులు దీపక్ కుమార్, రాజేష్, సాయి తేజ, మల్లికార్జున రెడ్డి, సూర్య, శ్రీధర్, వెంకట సాయి, పుష్కల్, శరత్, యశ్వంత్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, శివ చౌదరి, రమణ, జమీల్ భాయ్, సాజిద్, డివిజన్ నేతలు రవీందర్ ముదిరాజ్, ఆది నారాయణ, సతీష్ రెడ్డి, బొంత రవి, సత్య నారాయణ, పవన్ కుమార్, రమేష్ ఆచారీ, అనిల్ తదితరులు పాల్గొన్నారు. కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఓటరుగా నమోదు చేసుకోండి: భారత ఎన్నికల సంఘం

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై23 :**2025 జూన్ 24న ప్రారంభమైన బీహార్ ఓటర్ల జాబితా ప్రత్యేక పరిశీలన తొలి దశ ముగింపు దశలో మూల ఉద్దేశం: అర్హులైన ఓటరు ఎవ్వరూ మిగలకూడదు అర్హత లేని ఎవ్వరూ చేర్చకూడదు 2025 జూలై 23 నాటికి వెలుగులోకి వచ్చిన ముఖ్యాంశాలు: మొత్తం ఓటర్లలో 98.01 శాతం సమాచారం సేకరించబడింది 20 లక్షల మంది మృతులుగా గుర్తించబడ్డారు

28 లక్షల మంది శాశ్వతంగా వలస వెళ్ళినవారిగా గుర్తింపు 7 లక్షల మంది వివిధ చోట్ల దౌలతుగా నమోదైనవారు 1 లక్ష ఓటర్లు కనపడకుండా పోయారు 15 లక్షల మంది తమ ఫారాలను తిరిగి సమర్పించలేదు 7.17 కోట్ల ఓటర్ల ఫారాలు (90.89 శాతం) స్వీకరించబడి డిజిటలైజ్ చేయబడ్డాయి బూత్ స్థాయిలో చర్యలు: జూలై 20న, అసమగ్రంగా చేర్చబడిన ఓటర్లు మరియు ఇంకా ఫారాలు సమర్పించని ఓటర్ల జాబితాను బీహార్‌లోని 12 ప్రధాన రాజకీయ పార్టీలు నియమించిన 1.5 లక్షల బూత్ స్థాయి ప్రతినిధులకు బి ఎల్ ఎలు పంపించారు. ఇతర రాష్ట్రాల్లో తాత్కాలికంగా నివసిస్తున్న బీహార్ ఓటర్లు నమోదు చేసుకునే మార్గాలు: 1. వెబ్‌సైట్ ద్వారా లేదా మొబైల్ యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో ఫారమ్ నింపవచ్చు 2. ఫారమ్‌ను ముద్రించి సంతకం చేసి కుటుంబ సభ్యుల ద్వారా బూత్ స్థాయి అధికారి కి పంపవచ్చు 3. ముద్రించిన సంతకం చేసిన ఫారాన్ని వాట్సాప్ ద్వారా బి ఎల్ ఓకి పంపవచ్చు ముసాయిదా ఓటర్ల జాబితా 2025 ఆగస్టు 1న విడుదల ముసాయిదాలో పేర్లు తప్పుగా చేర్చబడినట్లైతే, లేదా పేరు మిస్సయ్యినట్లైతే, సంబంధిత అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల నమోదుదారుడి లేదా సహాయక నమోదుదారుడు వద్ద 2025 సెప్టెంబర్ 1లోపు అభ్యంతరాలు లేదా క్లెయిమ్‌లు సమర్పించవచ్చు. ధృవీకరణ: మీరు సమర్పించిన ఫారం స్థితిని తెలుసుకోవాలంటే ఫారాల్లో మొబైల్ నంబర్ ఇచ్చిన ఓటర్లకు ఎన్నికల సంఘం నుంచి సందేశాలు పంపబడ్డాయి. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయండి ఓటు హక్కును వినియోగించుకోండి.

# పర్యావరణ పరిరక్షణతో మానవ మనుగడ : బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ - జూలై 23:(నవభూమి ప్రతినిధి)**గాజుల రామారం డివిజన్ ఆక్సిజన్ పార్క్ వద్ద రాష్ట్ర అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై చెట్లను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.పచ్చదనంపెంపొందించినపుడే సమృద్ధిగా వర్షాలు, వాతావరణ సమతుల్యత ఉంటుందని, ప్రతీ ఒక్కరూ విధిగా చెట్లను నాటి సంరక్షించినట్లయితే పర్యావరణపరిరక్షణజరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ లక్ష్మణ్, సెక్షన్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, బీట్ ఆఫీసర్ ఎండి. అర్షద్, దూలపల్లి రేంజ్ సిబ్బంది, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, స్థానిక కాలనీల సంక్షేమ సంఘం నాయకులు విజయ్ రాంరెడ్డి, కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, రుద్ర అశోక్, ఇబ్రహీం ఖాన్, చిన్నా చౌదరి, రాములు గౌడ్, గోవర్ధన్ రెడ్డి, గుబ్బల లక్ష్మీనారాయణ, సాజిద్, హమీద్, శివా నాయక్, ప్రసాద్, జునైద్, గౌస్, సాధు యాదవ్, సంధ్యా రెడ్డి, మామీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా ప్రమాణాలు పెంపొందించాలి

- సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

- మిషన్ ప్రకృతికి శ్రీకారం
- సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్
- ఆధ్వర్యంలో డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ ఇండియాతో
- టిజిఎస్‌డబ్ల్యుఆర్ఈఐ ఎస్ఎంవోయూ








**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 23:** అన్ని హాస్టళ్లకు క్వాలిటీ ఫైన్ రైస్ ఇకనుండి హాస్టల్లో అల్యూమినియం పాత్రల బదులు స్టీల్ పాత్రలు వినియోగించాలి మీ అన్నగా అన్ని సమస్యల్లో తోడుంటా డైనింగ్ హాల్ , మెస్ లో ఎలాంటి నిబంధనలు ఉల్లంఘన లేకుండా చూసుకోవాలి సంక్షేమ గురుకులాలో విద్యా ప్రమాణాలు మరింత పెంపొందించే దిశగా అధ్యాపకులు కృషి చేయాలి సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఓరియంటేషన్ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బాధ్యతలు స్వీకరించిన తరువాత తొలిసారిగా, రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలలో పని చేస్తున్న జోనల్ అధికారులు, ప్రిన్సిపల్స్ తో ఒరియంటేషన్ కార్యక్రమం ఎం సి హెచ్ ఆర్ డి హైదరాబాద్ వేదికగా బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణ అవగాహన పెంపొందించేందుకు టీజీ ఎస్ డబ్ల్యూ ఆర్ ఈ ఐ ఎస్ డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ఇండియాల మధ్య 'మిషన్ ప్రకృతి'పై ఎం ఓ యు కుదుర్చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై, సంస్థ చేపట్టిన అనేక వినూత్న కార్యక్రమాలను అభినందించారు. డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ నిర్వాహకులు అనిల్ కుమార్ శివప్రసాద్ రెడ్డి నేతృత్వంలో ఈ ఒప్పందం కుదుర్చుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ. రాష్ట్రంలోని అన్ని సంక్షేమ వసతి గృహాల్లో పౌర సరఫరాల శాఖతో సమన్వయం చేసి, నాణ్యమైన , ఫైన్ రకం బియ్యం అందించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి వెల్లడించారు. వసతి గృహాల్లో ఇక నుండి అల్యూమినియం పాత్రలకు బదులుగా స్టీల్ పాత్రలలో వండాలనీ ఆయన ఆదేశించారు. ఇందుకు అయ్యే ఖర్చుల అంచనా నివేదిక సమర్పించాలని అధికారులకు సూచించారు. "గత ప్రభుత్వ పాలనలో ఉద్యోగుల సమస్యలకు పట్టించుకునే నాథుడు లేడని ఇప్పుడు పరిస్థితి మారిందన్నారు. ఉద్యోగుల సమస్యలను న్యాయపరంగా పరిష్కరించేందుకు పూర్తి స్థాయిలో ప్రభుత్వం అండగా ఉంటుంది," అని మంత్రి స్పష్టం చేశారు. ప్రిన్సిపాళ్లకు సర్వీస్ మ్యాటర్ కు సంబంధిత అంశాలను నియమావళి మేరకు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. "గతంలో విద్యార్థులు డార్మెటరీల్లోనే పాఠాలు విని, అక్కడే తిన్న ఘటనలు విన్నప్పుడు ఎంతో బాధ కలిగింది. ఇకపై హాస్టళ్లను స్వయంగా పర్యటిస్తానన్నారు. సమస్యలు నేరుగా తెలుసుకుంటాను," అని మంత్రి తెలిపారు. విద్యార్థులకు ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అందుకోసం ఆరోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టినా కి ఇప్పటికే సూచనలు చేసినట్లు చెప్పారు. ప్రతి హాస్టల్‌కు 15 రోజులకొకసారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి వైద్య బృందం వచ్చి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటాం అని పేర్కొన్నారు. "తాను కూడా ఒక సామాన్య కుటుంబం నుంచి వచ్చి, ఈ గురుకులాల్లోనే చదువుకున్న విద్యార్థినే. బాధ్యతలు తెలిసినవాడిని," అని మంత్రి చెప్పారు. విద్యా ప్రమాణాల పెంపే లక్ష్యంగా అధ్యాపకులు పనిచేయాలని మంత్రి దిశ నిర్దేశం చేశారు. విద్యార్థుల హితాన్ని దృష్టిలో పెట్టుకొని, సబ్జెక్ట్ వారీగా వెనుకబడ్డ వారిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జోనల్ అధికారులకు, ప్రిన్సిపాళ్లకు ఆదేశాలు ఇచ్చారు. డైనింగ్ హాల్స్, మెస్‌లో ఎలాంటి నిబంధనల ఉల్లంఘన జరగకుండా చూడాలని, వసతి గృహాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. సంక్షేమ హాస్టళ్లకు అవసరమైన నిధుల కోసం ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క తో మాట్లాడి వెంటనే మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. పరకాల డిగ్రీ కళాశాల తాత్కాలిక మరమ్మత్తులకు అవసరమైన నిధులను ఇన్‌చార్జి మంత్రితో మాట్లాడి ఆ కలెక్టర్‌తో సమన్వయం చేసుకొని వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని ఆయన అక్కడికక్కడే హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల డైట్ చార్జీలు, కాస్మెటిక్ ఛార్జీల పెంపుపై దృష్టి సారించలేదని తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మెస్ , కాస్మెటిక్ చార్జీలను పెంచిన విషయాన్ని గుర్తు చేశారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే యూనిఫాం, షూస్, పుస్తకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సర్వీస్ మేటర్, 010 పద్దు వేతనాలు, హెల్త్ కార్డుల పరిష్కారానికి ప్రభుత ముఖ్య కార్యదర్శితో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పిల్లలకు అందించే మెస్ విషయంలో అందులో జరిగే చిన్నపాటి లోటుపాట్లపై ప్రతిపక్షాలు, సోషల్ మీడియాలో బురద జల్లినా, అధికారులు నిర్లక్ష్యం చేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు ఈ కార్యక్రమంలో టీజీఎస్ డబ్ల్యూఆర్ఈఐఎస్ కార్యదర్శి. వి.ఎస్. అలగు వర్షిణి, ఐఏఎస్ మాట్లాడుతూ... ఇంతవరకు గురుకులలో చేపట్టిన విభిన్న వినూత్నమైన కార్యక్రమాలను ఆమె క్లుప్తంగా వివరించారు ఈ సందర్భంగా సంక్షేమ వసతి గృహాలకు సంబంధించి పూర్తిగా అండదండలు అందిస్తారని చెప్పిన మంత్రికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. "ఈ ప్రభుత్వనికి అండగా ఉండడంతో సంస్థ మరిన్ని నూతన లక్ష్యాలను చేరగలదని ఆమె అభిప్రాయపడ్డారు

# శ్రీ కాశి విశ్వేశ్వర ఆలయంలో మాస శివరాత్రి సందర్భంగా అతిరుద్ర యాగం

- ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్ రావు

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 23:** మాస శివరాత్రి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 124వ డివిజన్ ఎన్టీఆర్ నగర్‌లో ఉన్న శ్రీ కాశి విశ్వేశ్వర దేవాలయంలో భక్తిశ్రద్ధలతో అతిరుద్ర యాగాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు వాకిటి రామకృష్ణ ముదిరాజ్ ఆధ్వర్యంలో యాగం వైభవంగా కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులతో కలిసి యాగంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు



వాకిటి మంజుల, సుమలత, రమేష్, కిరణ్ శర్మ, పావని, శివ, రాజు, సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమానికై ఎల్లవేళలా కృషిచేస్తా : బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్- జూలై 23:(నవభూమి ప్రతినిధి)** ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను కలిసి పలు ఆహ్వానాలు, వినతులు అందజేయగా సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, గత పన్నెండేళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా కోట్లాది రూపాయలనిధులతోఅభివృద్ధి పరుస్తూ ప్రజలకు







అందుబాటులో ఉంటూ పనిచేస్తున్నామన్నారు.

# బొమ్మిడి శెట్టి హరిబాబుతో నాకు కాని మా కార్యాలయానికి సంబంధం లేదు ఎమ్మెల్యే వివేక్



**కుత్బుల్లాపూర్ - జూలై 23:(నవభూమి ప్రతినిధి)**బొమ్మిడి శెట్టి హరిబాబు అనే వ్యక్తి గత కొన్నేళ్లుగా చింతల్ కుత్బుల్లాపూర్లోనినాకార్యాలయంలో సిబ్బందిగా పనిచేయడం జరిగింది. నియోజకవర్గానికి చెందిన లబ్ధిదారుల నుంచి సంక్షేమ పథకాల విషయంలో హరిబాబు డబ్బులు తీసుకుంటున్నట్టు గత రెండు సంవత్సరాల క్రితం వచ్చిన అవినీతి ఆరోపణలను దృష్టిలో ఉంచుకొని సంవత్సరన్నర క్రితం హరిబాబు అనే వ్యక్తిని విధుల నుంచి తప్పించడం జరిగింది. అంతేకాక తన చేతిలో మోసపోయిన బాధితులకు అండగా నిలిచేందుకు హరిబాబుపై కేసును నమోదు చేయాలని నేనే స్వయంగా జీడిమెట్ల పోలీసులకు సమాచారం ఇవ్వడం జరిగింది. సంవత్సరన్నర క్రితం మావద్ద విధుల నుంచి తొలగించబడిన వ్యక్తి హరిబాబుతో నాకు కానీ, మా కార్యాలయానికి గానీ ఎటువంటి సంబంధం లేదు ఎమ్మాల్యే తెలిపారు.

# ఆర్టీసీ బస్సుల్లో 200 కోట్ల మహిళల ఉచిత ప్రయాణాల వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు







**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 23:** మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ద్వారా రాష్ట్ర మహిళలు 6,680 కోట్లు ఆదా చేసుకున్నారు ఉచిత ప్రయాణాలతో ఆర్టీసీలో ఆక్యుఫెన్సీ రేషియో 97 శాతానికి చేరింది కాలుష్యాన్ని నివారించేందుకు హైదరాబాదులో బ్యాటరీ బస్సులు వినియోగిస్తున్నాం కొద్ది రోజుల్లో హైదరాబాద్ నగర మహిళలకు వడ్డీ లేని రుణాల చెక్కులు పంపిణీ చేస్తాం 20 వేల కోట్లతో రాష్ట్రంలో కొత్త రోడ్ల నిర్మాణం, మరమ్మతులకు శ్రీకారం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాం, ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని మహిళలు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి 6,680 కోట్లు ఆదా చేసుకున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. 200 కోట్ల మహిళల ఉచిత ప్రయాణాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ ఆధ్వర్యంలో పండుగ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని డిప్యూటీ సీఎం అన్నారు. రాష్ట్రంలోని మహిళలు పిల్లల చదువుల కోసం, దేవాలయాల సందర్శన, నగరాల్లో ఉద్యోగం వంటి పనుల కోసం ఆర్టీసీ సేవలను మహాలక్ష్మి పథకం ద్వారా ఉపయోగించుకొని ఆర్థికంగా ప్రయోజనం పొందాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆర్టీసీ మునిగిపోయే పడవ అని ఆరోజు అన్నారు ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టిన తర్వాత ఇప్పుడు ఆర్టీసీ లాభాల్లోకి వచ్చి నిలదొక్కుకుందని డిప్యూటీ సీఎం వివరించారు. 200 కోట్ల ప్రయాణాలకు అయిన ఖర్చు 6,680 కోట్లు ఆడబిడ్డల పక్షాన ఆర్టీసీకి రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు చెల్లిస్తుందని తెలిపారు. భవిష్యత్తులోనూ ఆడబిడ్డల ఆర్టీసీ చార్జీలను రాష్ట్ర ప్రభుత్వమే ఆర్టీసీకి చెల్లిస్తుందని అన్నారు. ఆర్టీసీ లో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో కొత్త కొత్త విధానాలు తీసుకురావడం మూలంగా ఆదాయం పెరిగి ఇప్పటివరకు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 2,400 కొత్త బస్సులు కొనుగోలు చేసిందని డిప్యూటీ సీఎం అన్నారు. ఒకప్పుడు ఆర్టీసీ ఆర్యూపెన్సి రేషియో 60 శాతంగా ఉంటే మహాలక్ష్మి పథకం ద్వారా అది 97 శాతానికి పెరిగిందని తెలిపారు. మహాలక్ష్మి పథకానికి ముందు ఆర్టీసీలో 45 లక్షల మంది ప్రయాణం చేస్తే ఇప్పుడు వారి సంఖ్య 65 లక్షలకు చేరుకుందని వివరించారు. హైదరాబాదులో కాలుష్యం పెరుగుతుంది ఈ నగరాన్ని కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు నగరంలో ఉన్న డీజిల్ బస్సులను హైదరాబాద్ నగరం బయటికి దశలవారీగా షిఫ్ట్ చేస్తున్నారు. నగరంలో ఉన్న బస్సుల్లో 11 శాతం బ్యాటరీ బస్సులను జత చేశారు. ఇప్పటికే మూడు వేల బ్యాటరీ బస్సులను ఆర్డర్ ఇచ్చారు మరో 500 బస్సులను కొనుగోలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు అని తెలిపారు. ఈ రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న ప్రణాళికతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని తెలిపారు. మహిళలకు ఉచితంగా ఆర్టీసీలో ప్రయాణమే కాదు వారికి వడ్డీ లేని రుణాల ద్వారా బస్సులు కొనుగోలు చేయించి, ఆ బస్సులను ఆర్టీసీకి లీజుకు ఇప్పించి మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని తెలిపారు. ఇటీవలే బస్సుల అద్దెలకు సంబంధించిన కోటి రూపాయల నగదును నా ద్వారా మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయం సహాయక సంఘాల మహిళలకు అందించారని వివరించారు ప్రతి సంవత్సరం 20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు అందిస్తున్నామని అందులో భాగంగా మొదటి సంవత్సరం లక్ష్యానికి మించి 21, 650 వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు అందించామని వివరించారు. ఈనెల 12 నుంచి 20 వరకు రాష్ట్రవ్యాప్తంగా మహిళా శక్తి సంబరాల్లో వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ చేశామని తెలిపారు. కొద్ది రోజుల్లోనే హైదరాబాదు నగరంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాల పంపిణీ పండుగను హైదరాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, మైలాసిస్టెంట్ క్షమ శాఖ మంత్రి సీతక్కల ఆధ్వర్యంలో చేస్తామని తెలిపారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని రీతిలో 20వేల కోట్లతో కొత్త రహదారుల నిర్మాణం, ఉన్న రహదారుల మరమ్మతు, విస్తరణ కార్యక్రమాలు రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టబోతున్నట్లు తెలిపారు. రోడ్ల నిర్మాణం ద్వారా ఆర్టీసీలో సురక్షితంగా ప్రయాణం తోపాటు రాష్ట్రవ్యాప్తంగా సుఖమైన రవాణాకు అవకాశం ఏర్పడుతుందని తెలిపారు.

# లైబ్రరీలలో నిషేధాజ్ఞలతో కూడిన బోర్డులు ఏర్పాటు చేయడం పట్ల మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర ఆగ్రహం

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 23:** ప్రశ్నిస్తే పగబట్టినట్టుగా అన్నీ వర్గాలపై ఆంక్షలు విధించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి నిత్యకృత్యంగా మారింది. మొన్న యూనివర్సిటీల్లో ఆందోళనలు నిషేధిస్తూ మెమో ఇచ్చారు. నేడు లైబ్రరీ ల్లో విద్యార్థులపై ఆంక్షలు విధిస్తున్నారు. ప్రజాస్వామ్య పాలన అనే ఏడో గ్యారంటీని మరచి ఎమర్జెన్సీ రోజులను తిరిగి తెస్తున్నారు. గ్రంథాలయాలను రాజకీయ వేదికలుగా మార్చిన దుర్మార్గ చరిత్ర కాంగ్రెస్ పార్టీది. ఇప్పుడు సుద్దపూస మాటలు, నీతులతో బోర్డులు పెట్టినంత మాత్రాన పాపపరిహారం కాదు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ రాజకీయం అంతా లైబ్రరీల చుట్టే జరిగింది. రాహుల్ గాంధీ ని సైతం లైబ్రరీకి తీసుకువచ్చి బూటకపు హామీలు ఇచ్చిన సంగతి మరిచిపోయారా? అధికారంలోకి రాగానే అవి రాజకీయ వేదికలు కావు, గ్రంథాలయాలు అని గుర్తు వచ్చాయా? గ్రంథాలయాల్లో పోలీసు లాఠీ చార్జీలు జరిపించిన అరాచక చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది. విద్యార్థులు, నిరుద్యోగుల వీపులు పగుల గొట్టిన అమానుష పాలన కాంగ్రెస్ ప్రభుత్వానిది. జాబ్ క్యాలెండర్ ఏమైందని మీ నాయకుడిని విద్యార్థులు నిలదీసినందుకు, ఈరోజు గ్రంథాలయాల్లో నిషేధాజ్ఞలు ఏర్పాటు చేస్తారా? ప్రతిపక్షంలో ఉన్నపుడు ఒక విధంగా, అధికారం పక్షంలోకి రాగానే మరొక విధంగా వ్యవహరిస్తారా? ఒక్క విద్యార్థులే కాదు, యావత్ తెలంగాణ మీరు ఇచ్చిన మోసపూరిత హామీల గురించి నిలదీస్తున్నది. మొత్తం తెలంగాణ సమాజం మీద నిషేధాజ్ఞలు విధిస్తారా? జాబ్ క్యాలెండర్ జాబ్ లెస్ క్యాలెండర్ చేసారు. మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలని మోసం చేసారు. నిరుద్యోగ భృతి పేరిట నయవంచన చేసారు. 20నెలల్లో 12వేల ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా 60వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నావు. నీ తప్పుడు ప్రచారంపై కడుపు మండిన విద్యార్థులు, నిరుద్యోగులు ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నవు. నెలల తరబడి విద్యార్థులు, నిరుద్యోగులు నోటిఫికేషన్ల కోసం ఎదురు చూస్తుంటే నువ్వు ఢిల్లీకి చక్కర్లు కొడుతూ కాలం వెళ్లదీస్తున్నవు. ఆంక్షలతో, నిషేధాలతో నిరుద్యోగుల హృదయాల్లో రగులుతున్న నిరసన జ్వాలలను చల్లార్చలేరు. ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడి విద్యార్థులకు, నిరుద్యోగులకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చాలని, రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి వెంటనే నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం



## సిసి రోడ్డులు పూర్తి చేయిస్తా: కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి





**కుత్బుల్లాపూర్ - జూలై 23:(నవభూమి ప్రతినిధి)**బాబాసాహెబ్ అంబేద్కర్ అసోసియేషన్ బస్తీ లో కొత్త సిసి రోడ్లు పనులను పరిశీలిస్తున్న 130 డివిజన్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి బస్తీ కమిటీ సభ్యులు వాసులతో కలిసి. పాదయాత్ర చేసి బస్తీలో ఉన్న సమస్యలను తెలుసుకోవడం జరిగింది. త్వరలోనే అధికారులతో మాట్లాడి పూర్తి చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బస్తీ అధ్యక్షులు అంజద్,బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు జహంగీర్, చిరంజీవి, తిరుపతి, రాజు, కరీం భాయ్. పాల్గొనడం జరిగింది..

## ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఆర్‌యుబి,ఆర్ఓబిల పనులను వెంటనే ప్రారంభించాలి



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** మల్కాజిగిరి పరిధిలోని వాజపేయి నగర్, గౌతమ్ నగర్ లలో ఆర్యుబి పనులను వెంటనే ప్రారంభించాలని కోరుతూ బుధవారం సికింద్రాబాద్ రైల్ నిలయం లో సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ , ప్రిన్సిపల్ చీఫ్ ఇంజినీర్ ఆంజనేయ రెడ్డి, చీఫ్ ఇంజినీర్ ఏ.హెచ్ . మల్లికార్జున్ లను కలిసి మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని ఆర్ యు బి మరియు ఆర్ ఓ బి ల పనులు త్వరగా చేపట్టి నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యలను నివారించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మురుగేష్ , మేకల రాము యాదవ్, మా రెడ్డి రాజశేఖర్ రెడ్డి , డోలి రమేష్, సురేందర్ రెడ్డి, శోభన్ బాబు, ప్రభాకర్, ఉస్మాన్, వంశీ ముదిరాజ్, రాజశేఖర్ రెడ్డి, వెంకటేష్,నయీం, శ్రీకాంత్ సాయి ప్రసాద్ పాల్గొన్నారు.

## ఫలహారం ఊరేగింపులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ - జూలై 23:(నవభూమి ప్రతినిధి)**జీడిమెట్ల డివిజన్ పరిధిలోని వినాయక్ నగర్ వెల్ఫేర్అసోసియేషన్ ఆధ్వర్యంలో కే. నర్సింగ్ రావు నిర్వహించిన పలహారం బండి. ఊరేగింపు కార్యక్రమంలో కూన శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కొత్త పరిశ్రమలు రావాలి.. యువతకు ఉపాధి దక్కాలి

- ఇదే మా ప్రభుత్వ సంకల్పం, ఆ దిశగా చిత్తశుద్ధితో కృషి చేస్తున్నాం
- పారిశ్రామికవేత్తలకు అన్ని రకాలుగా అండగా ఉంటాం
- పారిశ్రామికాభివృద్ధిలో పరిశ్రమలను భాగస్వామ్యం చేస్తాం





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జులై 23:** తెలంగాణకు కొత్త పరిశ్రమలు రావాలి. ఇక్కడి యువతకు ఉపాధి దక్కాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సీఐఐ, ఫిక్కీ, ఎఫ్ టీసీసీఐ, ఎలీప్, టిఫ్, టాప్మా, టీఎస్ టీఎంఏ తదితర పారిశ్రామిక సంఘాల ప్రతినిధులతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. 'తెలంగాణ పురోగతిలో భాగస్వామ్యమవుతున్న పారిశ్రామికవేత్తలకు అన్ని రకాలుగా అండగా ఉంటాం. చట్టాలు, నిబంధనల పేరిట వారిని ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశం మాకు లేదు. రాష్ట్రంలోని ప్రతి పరిశ్రమను కాపాడుకుంటాం. ముఖ్యంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న ఎంఎస్ఎంఈ రంగానికి అండగా ఉంటాం. అలాగే... కార్మికుల ప్రయోజనాలను కాపాడుతాం' అని వివరించారు. 'గత ప్రభుత్వం మాదిరిగా ఏకపక్షంగా వ్యహరించం. మాది అందర్నీ కలుపుకుని పోయే ప్రభుత్వం. రాష్ట్రాభివృద్ధి కోసం అందరి సలహాలు, సూచనలు స్వీకరిస్తాం. వాటిని ఆచరణలో పెడతాం. పారిశ్రామికాభివృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ ప్రయాణంలో పరిశ్రమలను భాగస్వామ్యం చేయాలని నిర్ణయించాం. అందుకే... పలు పారిశ్రామిక సంఘాల ప్రతినిధులతో సమావేశమై రాబోయే రోజుల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై మేధో మథనం చేశాం' అని పేర్కొన్నారు. 'పారిశ్రామికాభివృద్ధిలో తెలంగాణ ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా మారింది. ఏడాదిన్నర వ్యవధిలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రానికి కొత్తగా రూ.3 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను తీసుకొచ్చాం. ప్రైవేట్ రంగంలో లక్ష మందికి పైగా ఉపాధి కల్పించాం. అయినా... రాష్ట్రం నుంచి పరిశ్రమలు తరలి వెళ్లిపోతున్నాయంటూ బీఆర్ఎస్, బీజేపీ మాపై దుష్ప్రచారం చేస్తుంది' అని కొత్తగా రాష్ట్రానికొచ్చిన పెట్టుబడుల గురించి సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులకు వివరించారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై అవగాహన కల్పించారు. సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో తెలంగాణ మినమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ ఛైర్మన్ బి.జనక్ ప్రసాద్, ఐటీ, పరిశ్రమల శాఖ స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, కార్మిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్, పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి, పారిశ్రామిక సంఘాల ప్రతినిధులు సమీవుద్దీన్, రాజీవ్ వెంకటరమణ, రాంచంద్రారావు, శేఖర్ రెడ్డి, జయదేవ్, రాజీవ్, సుజాత, రమాదేవి, సుధీర్ రెడ్డి, సునీల్, గౌతమ్, అరుణ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఐదు గ్రామాలకు త్వరలో నక్షా మ్యాప్‌లు ఖరారు

- ఆ గ్రామాల్లో సర్వేమ్యాప్, భూధార్ అమలుకు యోచన
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 23:**హైదరాబాద్ :- దశాబ్దాలుగా రాష్ట్రంలో నక్షా లేని 413 గ్రామాలకు గాను ఐదు గ్రామాలలో ప్రయోగాత్మకంగా చేపట్టిన రీసర్వేను విజయవంతంగా పూర్తిచేశామని వీలైనంత త్వరితగతిన ఆ ఐదు గ్రామాల్లో సర్వే బౌండరీస్ యాక్ట్ ప్రకారం నక్షా మ్యాప్ నకు తుదిరూపునిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. బుధవారం నాడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో రీసర్వేపై ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి శేషాద్రి, రెవెన్యూ శాఖ కార్యదర్శి వి. లోకేష్ కుమార్, సర్వే ల్యాండ్‌సెటిల్ మెంట్ కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిజాం కాలం నుంచి 413 గ్రామాలకు నక్షాలు లేవని గత ప్రభుత్వం పది సంవత్సరాలలో ఈ గ్రామాలను గాలికి వదిలేసిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం దీనికి పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో ప్రయోగాత్మకంగా మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం సలార్ నగర్, జగిత్యాల్ జిల్లా భీర్పూర్ మండలం కొమ్మనాపల్లి ( కొత్తది) , ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమడ, ములుగు జిల్లా వెంకటాపురం మండలం నూగురు, సంగారెడ్డి జిల్లా వట్ పల్లి మండలం షాహిద్ నగర్ గ్రామాల్లో డ్రోన్ / ఏరియల్ మరియు ప్యూర్ గ్రౌండ్ ట్రూతింగ్ రోవర్ పద్ధతుల్లో సర్వే నిర్వహించామని తెలిపారు. నిబంధనల ప్రకారం భూ యజమానులకు





నోటీసుల జారీ చేయడం, గ్రామ సభలు నిర్వహించి యజమానుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని ప్రతి ఒక్కరి భూములకు సర్వే హద్దులను ఖరారు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఈ ఐదు గ్రామాల్లో ఎదురైన అనుభవాలను దృష్టిలోపెట్టుకొని మిగిలిన గ్రామాల్లో కూడా రీసర్వే నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల మనోభావాలు, ఆలోచనలకు అనుగుణంగా వారు సంతృప్తి చెందేవిధంగా నక్షా మ్యాప్ ఉండాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం ఏం చేసినా అంతిమంగా సామాన్య ప్రజలు, రైతుల సంతోషమే ప్రధానమన్నారు. భూములు అమ్మకం, కొనుగోలు సందర్భంలో హద్దులతో కూడిన సర్వే మ్యాప్ ను ఖచ్చితంగా జత పరచాలని అలాగే దేశంలో ప్రతి పౌరుడికి ఆధార్ నెంబర్ ఎలా ఉంటుందో భూములకు కూడా భూదార్ నెంబర్ కేటాయించాలని భూభారతి చట్టంలో స్పష్టం చేయడం జరిగిందని ఈ ఐదు గ్రామాలలో ఈ రెండు అంశాలను అమలు చేయాలన్న ఆలోచన చేస్తున్నామన్నారు. ఈ ఐదు గ్రామాలలో ఐదు గుంటలకు పైగా ఉన్నభూములకు కొత్తగా సర్వేనెంబర్లు ఇవ్వాలని, అలాగే రెవెన్యూ, ఫారెస్ట్, దేవాదాయ, వక్ఫ్ భూములు ఉంటే వాటి వివరాలను కూడా రికార్డులలో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, సర్వే ల్యాండ్ సెటిల్‌మెంట్ జాయింట్ డైరెక్టర్ ప్రసన్న లక్ష్మి, ఐదు గ్రామాలకు చెందిన ఆర్డీవోలు, తహశీల్దార్లు, సర్వే ల్యాండ్ సెటిల్‌మెంట్ అసిస్టెంట్ డైరెక్టర్లు, సర్వే నిర్వహించిన ఏజన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



**పటాన్ చెరు - నవభూమి ప్రతినిధి:**–గుమ్మడిదల మండలంలోని మంబాపూర్ గ్రామానికి చెందిన కంజర్ల సుదర్శన్, రోడ్డు ప్రమాదంలో, నీరుడి శ్రీనివాస్ అనారోగ్యంతో మరణించారు. ఈ విషాదకర సమయంలో వారి కుటుంబాలను పరామర్శించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, ఈ దుఃఖాన్ని తట్టుకోగలిగే ధైర్యాన్ని దేవుడు ఇవ్వాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు గోవర్ధన్ రెడ్డిని కలిసి వారి సమస్యలు వినిపించారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని, వారి కుటుంబాలకు అవసరమైన సహాయం అందించేందుకు ఆయన భరోసా ఇచ్చారు. ఈ సందర్శనలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు ప్రకాష్, దయానంద్, లక్ష్మణ్, రాజు, వీరయ్య, వీరేష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఫలహారం బండ్ల ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్ చెరు - నవభూమి ప్రతినిధి:**–ఆషాడ మాసం పురస్కరించుకొని పటాన్ చెరు డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో ఆయా కుల సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి ఫలహారం బండ్ల ఊరేగింపు కార్యక్రమాలలో పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కార్యక్రమం నిర్వాహకులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఘనంగా సన్మానించారు. తెలంగాణ సంస్కృతికి సాంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీక అన్నారు. ఈ కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, ఆయా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## 18వ మహా పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్‌చెరు - నవభూమి ప్రతినిధి:**–వీరశైవ లింగాయత్ సమాజం పటాన్ చెరు ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం విశ్వశాంతి కై పటాన్ చెరు నుండి బొంతపల్లి వీరభద్ర స్వామి ఆలయం వరకు నిర్వహించే 18వ మహా పాదయాత్ర పోస్టర్ ను బుధవారం సాయంత్రం పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆవిష్కరించారు. విశ్వశాంతికై 18 సంవత్సరాలగా పాదయాత్ర నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో ముందుకు కొనసాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి అర్హులైన ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి: బిఆర్ఎస్ నాయకులు





**కుత్బుల్లాపూర్ - జూలై 23:**(నవభూమి ప్రతినిధి– జగద్గిరిగుట్ట డివిజన్ జగద్గిరి నగర్ కి చెందిన పి.హనుమంత్ రావు తండ్రి పి.నారాయణ (63), 125 - గాజుల రామారం డివిజన్ భవానీ నగర్ కి చెందిన మహమ్మద్ అజ్మాత్ అలీ తండ్రి మహమ్మద్ అహ్మద్ అలీ (72) లు అనారోగ్య సమస్యతో బాధపడుతున్న విషయాన్ని స్థానిక బిఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి పి.హనుమంత్ రావు కు 2,00,000/- రూపాయలు, మహమ్మద్ అజ్మాత్ అలీకి 1,50,000/- రూపాయల విలువ గల ఎల్వోసీ చెక్కును మంజూరు చేయించగా ఈరోజు చింతల్ ఎమ్మెల్యే గారి కార్యాలయంలో ఆయా డివిజన్ కు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకుల చేతుల మీదుగా లబ్ధిదారుల కుటుంబసభ్యులకు ఎల్ఓసి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కుత్బుల్లాపూర్ ప్రజల ఆరోగ్య ధీమా, మా నాయకులు, కుత్బుల్లాపూర్ ప్రజల సంక్షేమ ప్రదాత, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఆరోగ్యం బాగోలేక మెరుగైన చికిత్సకై ఎదురుచూస్తున్న ప్రతి ఒక్క నిరుపేద లబ్ధిదారుడు ఈ ఎల్ఓసి సదుపాయాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, మల్లేష్ గౌడ్, పాపులు గౌడ్, విఠల్, మల్ల చారి, అయోధ్య, వెంకటేష్, రాజా భాయ్, షమీమ్ బేగం, దుర్గా, ఫర్జానా బేగం తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మాపూర్‌లో నకిలీ ఆర్టీఏ అధికారుల హల్చల్

- రోడ్లపై టిప్పర్ లారీలను ఆపి దాడులు
- మూడుచింతలపల్లి మున్సిపల్ లక్ష్మాపూర్‌లో నయా దందా
- యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కీసరి భాను చందర్
- శామీర్‌పేట పోలీస్ స్టేషన్లో బాధితులు ఫిర్యాదు





**శామీర్‌పేట, జులై 23 (నవభూమి ప్రతినిధి) :** ఆర్టీఏ, మైనింగ్ అధికారులమంటూ రోడ్లపై టిప్పర్ లారీలను ఆపి డ్రైవర్లపై దాడులకు పాల్పడుతూ కొందరు యువకులు హల్చల్ చేస్తున్నారు. శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మాపూర్ రోడ్డుపై మంగళవారం అర్ధరాత్రి ఆర్టీఏ, మైనింగ్ అధికారులమంటూ కొందరు యువకులు లారీలను ఆపి వారి వద్ద నుంచి బలవంతంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. ఈ క్రమంలో డబ్బులు ఇవ్వడానికి నిరాకరించిన లారీ డ్రైవర్లను చితకబాది హుడాయించారు. దీంతో బాధితులు బుధవారం ఉదయం శామీర్‌పేట పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం..లి మూడుచింతలపల్లి మున్సిపల్ లక్ష్మాపూర్ గ్రామంలో కొందరు యువకులు రాజకీయ అండదండలతో దాడులకు పాల్పడుతున్నారని ఆవేదన చెందారు. అర్ధరాత్రి రోడ్డుపై టిప్పర్ లారీలు ఆపి ఆర్టీఏ అధికారులం అంటూ యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కీసరి భాను చెందర్, అతని తమ్ముడు వేణు, సహచరుడు మేడమైన రాజు దాడులకు పాల్పడుతూ హల్చల్ చేశారని తెలిపారు. సైరన్ వేసుకుంటూ తెల్లని (టిఎస్08 హెచ్ జి 4449) కారులో వచ్చి లారీలను ఆపడమే కాకుండా ఆర్టీఏ, మైనింగ్ అధికారులమంటూ నకిలీ కేటుగాళ్లు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. " మీ సేటుకు ఫోన్ చెయ్.. రమ్మను.. లేదంటే.. (దుర్భాషలు)" మాట్లాడుతూ కర్రలతో దాడి చేశారని, తమ వద్ద ఉన్న సెల్ ఫోన్లు ధ్వంసం చేశారని బాధితులు ఆవేదన చెందారు. "ఈ విషయం ఎవరికైనా చెప్పినా.. పోలీస్ స్టేషన్ కు వెళ్లినా చంపేస్తా" అని బెదిరింపులకు పాల్పడుతున్నారని బాధితులు పేర్కొన్నారు. వీరి వల్ల తమకు ప్రాణభయం ఉందని పోలీసులు విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితులు కోరారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## వర్షాకాలంలో జేఎన్టీయూహెచ్‌లో అవస్థలు

- చీఫ్ ఇంజినీర్ నిర్లక్ష్యంపై విద్యార్థి సంఘ నేతల ఆగ్రహం





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 23 :** తీవ్ర వర్షాకాలంలో జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జెఎన్‌టీయూహెచ్) లో విద్యార్థులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. చిన్న వర్షానికే భవనాల్లోని గోడలు, స్లాబ్‌లు కారుతుండడం విశ్వవిద్యాలయ ప్రతిష్టను దిగజారుస్తోందని విద్యార్థి సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. ప్రతిష్టాత్మకంగా స్వీడన్, జర్మనీ దేశాలతో ఉన్న ఎంఓయూ ఒప్పందాలకై ప్రస్తుతం అడ్మిషన్ ప్రక్రియలు కొనసాగుతున్న వేళ, ఈ పరిస్థితులు తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. వర్షాల సమయంలో జాగ్రత్తలు తీసుకోవడంలో చీఫ్ ఇంజనీర్ పూర్తిగా విఫలమయ్యారని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. చదువుకు అనువైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత వహించాల్సిన చీఫ్ ఇంజనీర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటం బాధాకరమని వారు తెలిపారు. పైగా, ఈ సమస్యలపై వైస్‌చాన్సలర్‌కు తగిన సమాచారం ఇవ్వకుండా, తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విద్యార్థి నేతలు మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో, తక్షణం చీఫ్ ఇంజనీర్‌పై చర్యలు తీసుకోవడంతో పాటు, వర్షాకాల సమస్యల నివారణకు తగిన చర్యలు చేపట్టి విశ్వవిద్యాలయాన్ని సురక్షితంగా, ఆరోగ్యకరంగా ఉంచాలని విద్యార్థి సంఘాల ప్రతినిధులు డాక్టర్ కరుణాకర్ రెడ్డి, అశోక్ గౌడ్, తేజ, జవ్వాజి దిలీప్, లకావత్ భాను ప్రకాష్ నాయక్, జగన్ వైస్‌చాన్సలర్‌కు విజ్ఞప్తి చేశారు.

# గర్భిణీ మహిళకు బాసటగా నిలిచిన ఆనంద్ కృష్ణారెడ్డి





**పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి:**–సుదూర ప్రాంతాల నుండి వచ్చి ఆరోగ్య సమస్యల్ని ఎలా పరిష్కరించుకోవాలో తెలియక అవస్థలు పడుతున్న ఓ మహిళకు బొల్లారం మున్సిపల్ బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి బాసటగా నిలిచారు. ఇతర రాష్ట్రం నుంచి బ్రతుకుతెరువు కోసం వలస వచ్చి గర్భవతిగా ఉన్న ఓ మహిళ వైద్య సదుపాయం ఎక్కడ అందుబాటులో ఉంటుందో తెలియక ఆనంద్ కృష్ణారెడ్డి సహాయం కోరింది. దీంతో ఆయన స్పందించి ఆమెను బొల్లారం మున్సిపల్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఆశా వర్కర్ల దగ్గరకు తీసుకెళ్ళారు. ఆమెను వారికి అప్పగించి ఆమెకు వైద్య సదుపాయం కోసం సహకారం చేయాలని కోరారు. ఆమెకు వైద్య పరీక్షలు, మందులు ఇప్పించాలని, ఆమెకు ప్రసవం సమయంలో అన్ని విధాలా సహకారం అందించాలని చెప్పారు. అనంతరం ఆయన బయటకు వస్తుండగా అక్కడ ఉన్న గర్భవతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఎవరికైనా ప్రసవం సమయంలో అత్యవసర పరిస్థితుల్లో వాహనం కావాలంటే తన సొంత వాహనం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, గర్భిణీ స్త్రీలను ఆసుపత్రికి తరలించడానికి తాను సిద్ధంగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. పిలవగానే తనను వెంటబెట్టుకొని తీసుకెళ్ళి వైద్య సదుపాయం కోసం ఏర్పాటు చేసిన ఆనంద్ కృష్ణారెడ్డి కి ఆ మహిళ కృతజ్ఞతలు తెలిపారు.

# శిథిలావస్థలోకి చేరుకున్న భవనాలకు నోటీసులు జారీ చేయండి

### 100 రోజుల ప్రణాళిక భాగంగా వార్డుల్లో స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్ పర్యటన



**పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి:**–శిథిలావస్థలోకి చేరుకున్న భవనాలను గుర్తించి నోటీసులు జారీ చేయాలని బొల్లారం మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్ అన్నారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 52వ రోజు స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ బి.కిషన్ తో కలిసి మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో పర్యటించారు. భువన సర్వే, శిథిలవస్థలో ఉన్న భవనాలను, దారి పొడవునా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించుట పనులను పర్యవేక్షించటం జరిగింది. 100 రోజుల కార్యక్రమం లో భాగంగా వివిధ వార్డుల్లో జరుగుతున్న పరిశుభ్రత కార్యక్రమాలను పరివేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎ ఈ, రెవెన్యూ ఆఫీసర్, మేనేజర్, వార్డ్ ఆఫీసర్స్, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫలహారం బండి ఊరేగింపులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ - జూలై 23:**(నవభూమి ప్రతినిధి)నియోజకవర్గం పరిధి 125 గాజులరామారం డివిజన్ చంద్రగిరి నగర్,128 చింతల్ డివిజన్ చింతల్ పార్టీ నాయకులు, కార్యకర్తల ప్రత్యేక ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్ ఫలహారం బండి ఊరేగింపులో పాల్గోని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు..అనంతరం అంగరంగా వైభవంగా జరిగిన అమ్మవారి ఊరేగింపు, పోతరాజుల నృత్యాలు విక్షించారు ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ఆషాడ మాస బోనాల పండుగ మరుసటి రోజు ఫలహారం బండి పై అమ్మవారిని ఊరేగిస్తూ ప్రజలందరికీ దీపారాధనలతో భక్తిని చాటుకుంటారన్నారు.. తెలంగాణ రాష్ట్రంలో ఆషాడ మాస బోనాల సందర్భంగా ఫలహారం బండి ఊరేగించడం అనవయతీగా వస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, చంద్రకాంత్, మహేష్, రాకేష్,రాజు,శివ, పార్వతి, సంతోష్,సుఖ్ దేవ్, రఘు యాదవ్, రాధాకృష్ణ రెడ్డి, బాల్ రెడ్డి, తిరుపతి నాయుడు,కిషోర్, బసంత్ రెడ్డి,సతీష్, మూర్తి, పవన్, పరుచూరి శ్రీనివాస్, పూర్ణచంద్రరావు, శ్రీనివాస్ రెడ్డి,మురళి, బాలకృష్ణారెడ్డి,



గుండు శ్రీను,పులి బలరాం,కృష్ణ యాదవ్, రామకృష్ణ, గంగన్న,శ్రీనివాస్, కుమార్, నరసింహ గార్లతో పాటు బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు..

# విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రామకృష్ణ రావు
- ఫతేనగర్ డివిజన్‌లోని శాస్త్రినగర్‌లో ఘనంగా ఉద్భవ్ ప్రైవేట్ పాఠశాల ప్రారంభోత్సవం



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 23:** నేటి సమాజంలో విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని, ప్రతి వ్యక్తి అభివృద్ధికి విద్యే బలంగా నిలుస్తుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రామకృష్ణ రావు అన్నారు. బుధవారం ఫతేనగర్ డివిజన్‌లోని శాస్త్రినగర్ మురికివాడలో ఏర్పాటు చేసిన ఉద్భవ్ ప్రైవేట్ పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ డీజీపీ జితేందర్ ఆయనతో కలిసి పాఠశాలని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీ ఎస్ రామకృష్ణ రావు మాట్లాడుతూ...తాము విద్యాభ్యాసం చేసిన రోజుల్లో రెసిడెన్షియల్ పాఠశాలల్లో కిటికీలు, తలుపులు కూడా సరైనవిగా ఉండేవి కావన్నారు. కానీ, అప్పుడు కూడా విద్యపై అంకితభావం ఉండేదని తెలిపారు. అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు విద్యకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చారని, అలాంటి ఆదర్శాలు మనం అనుసరించాలని కోరారు. ఉద్భవ్ పాఠశాల ఏర్పాటుకు ఐఐఎంఎ అహ్మదాబాద్ పూర్వ విద్యార్థుల కృషి అభినందనీయమని పేర్కొన్నారు. పేదల కోసం అలుమ్నీలు సేవా కార్యక్రమాల్లో భాగంగా ఇటువంటి స్కూల్‌లు ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు. సమాజంలో ఉన్న వృద్ధుల, మహిళల, యువత అభివృద్ధికి విద్యే మార్గం అని వ్యాఖ్యానించారు. మిషన్





2025 సాధ్యమే: డీజీపీ జితేందర్ ఈ సందర్భంగా డీజీపీ జితేందర్ మాట్లాడుతూ... పిల్లలకు చిన్ననాటి నుంచే నీవు సాధించగలవు, కమాన్ అంటూ స్ఫూర్తినివ్వాలని సూచించారు. పిల్లల్లో ఉన్న సామర్థ్యాన్ని వెలికితీసే విధంగా వారిని ముందుకు నడిపిస్తే మిషన్ 2025 తప్పకుండా నెరవేరుతుందన్నారు. సమాజ అభివృద్ధికి చదువు అత్యవసరం అని, యువత చదువుపై దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు. మహిళల పాత్ర కూడా సమాజ అభివృద్ధిలో కీలకమని పేర్కొన్నారు. పేదల కోసం మరిన్ని పాఠశాలలు అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఐఎంఎ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మురళీధర్, శివరంగ్టూ, పాఠశాల కరస్పాండెంట్ హరీష్ కుమార్, బాలానగర్ డీసీసీ సురేష్, బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి, సనత్‌నగర్ సీఐ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. చీఫ్ సెక్రటరీ, డీజీపీ వచ్చారన్న సమాచారంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# అక్రమ అరెస్టులకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు

- యూనియన్ నాయకుడు చంద్రకాంత్‌ను అరెస్టు చేసిన పోలీసులు

**కుత్బుల్లాపూర్– జూలై 23:**(నవభూమి ప్రతినిధి):క్రమ అరెస్టులను నిరసిస్తూ రేపు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు పిలుపునివ్వడం జరిగిందిఅక్రమ అరెస్టులు నిర్బంధాల మధ్య జయప్రదంగా ముగిసిన ఛలో సెక్రటేరియట్విద్యా రంగంపై రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ యూ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఛలో సెక్రటేరియట్ ముట్టడి నేపధ్యం లో ముందస్తు అక్రమ అరెస్టులను తీవ్రంగాఖండిస్తున్నాం.శాంతియుతంగా ప్రజాస్వామిక బద్ధంగా నిరసన వ్యక్తం చేసే హక్కును కూడా అణిచివేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం.అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని రాజ్యాంగం కల్పించిన హక్కులను కూడా అణిచివేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం. విద్యారంగ సమస్యలు పరిష్కరించే వరకు రానున్న రోజుల్లో పూర్తి స్థాయిలో పెద్ద ఎత్తున ఆందోళన కారక్రమాలు చేపడుతామని ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ఎం చంద్రకాంత్ తెలిపారు. అక్రమ అరెస్టులను నిరసిస్తూ రేపు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు పిలుపునివ్వడం జరిగింది. అరెస్టు



చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి విద్యారంగం సమస్యల పరిష్కారానికై కృషి చేయాలని లేని పక్షంలో రానున్న రోజులలో పెద్ద ఎత్తున వేలాదిమంది విద్యార్థులతో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని, ఎమ్మెల్యేలు మంత్రుల ఇళ్లను కూడా ముట్టడిస్తామని అన్నారు. అక్రమ అరెస్టులను నిరసిస్తూ రేపు రాష్ట్ర వ్యాప్త ఆందోళన కార్యక్రమాలలో ప్రతి ఒక్క విద్యార్థి పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అక్రమ అరెస్టులతో విద్యార్థి ఉద్యమాలను ఆపలేరని ఈ సందర్భంగా అన్నారు.

## దుర్గా భవాని అమ్మవారిని దర్శించుకున్న దుండిగల్ మున్సిపల్ బీఆర్ఎస్ నాయకులు: శంభీపూర్ క్రిష్ణ




**కుత్బుల్లాపూర్ - జూలై 23:(నవభూమి ప్రతినిధి)**నాగ్సాన్ పల్లి లోని ఏడుపాయల వన దుర్గ భవాని అమ్మవారిని దర్శించుకున్న దుండిగల్ మున్సిపల్ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ నర్సింగం భరత్ కుమార్, పాక్స్ డైరెక్టర్ అర్కల జీతయ్య, మాజీ వార్డ్ మెంబర్ ఇంద్రసేన, దుండిగల్ మున్సిపాలిటీ యూత్ అధ్యక్షులు మైసిగరి శ్రీకాంత్, నాయకులు రవి తదితరులు పాల్గొన్నారు.

## గుమ్మడిదల నూతన ఎస్ఐగా లక్ష్మీకాంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ



**పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి:-** గుమ్మడిదల పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా పెరుమళ్ళ లక్ష్మీకాంత్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఎస్‌హెచ్‌ఓగా విధులు నిర్వహించిన భరత్ భూషణ్ చార్మినార్ జోన్‌కి బదిలీ కాగా, ఆయన స్థానంలో లక్ష్మీకాంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, స్థానికంగా శాంతి భద్రతల పరిరక్షణకు, ప్రజలకు వేగవంతమైన సేవలందించడానికి కృషి చేస్తానని, నేరాలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు.

## రామంతాపూర్‌లో ఇంటికి నిప్పు

### బాధిత కుటుంబాన్ని పరామర్శించిన పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ - నవభూమి** :రామంతాపూర్ లోని ఇందిరానగర్ కు చెందిన శ్రీనివాస్ ఇంటికి గుర్తు తెలియని వ్యక్తులు పెట్రోల్ పోసి నిప్పు పెట్టారు.దీంతో ఇంట్లో ఉన్న రెండు ద్విచక్రవాహనాలు కాలి పోయాయి.బాధిత కుటుంబానికి అండగా నిలిచిన పరమేశ్వర్ రెడ్డి,విషయం తెలుసుకున్న ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.ఈ చర్యకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.వెంటనే గుర్తించి నింధితులను అరెస్టు చేయాలన్నారు. బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ ఘటన జరిగినప్పుడు ఎవ్వరు ఇంట్లో లేకపోవడంతో ప్రమాదం తప్పిందని శ్రీనివాస్ కుటుంబ సభ్యులు వాపోయారు.ఈ కార్యక్రమం లో ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్,వాళ్ళపు శ్రీకాంత్ యాదవ్,బుల్లెట్ అశోక్,కశ్మల్లా శంకర్,ఉపేందర్ రెడ్డి, భాస్కర్,సందీప్,అధినారాయణ, షకీల్,సాయి, చోటు,బొట్టు రామ్ పాల్గొన్నారు,

## పేద విద్యార్థుల కోసం ఫతేనగర్‌లో కొత్త ఉద్భవ్

## పాఠశాల క్యాంపస్‌ను ప్రారంభించిన చీఫ్ సెక్రటరీ, డిజిపిలు





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 23:** ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్, అహ్మదాబాద్ పూర్వ విద్యార్థుల సంఘం హైదరాబాద్ చారిటబుల్ ట్రస్ట్ (ఐఐఎం ఏ ఏ ఏ హెచ్సిటి) ఆధ్వర్యంలో పేద విద్యార్థుల కోసం హైదరాబాద్లోని ఫతేనగర్ పరిధిలోని శాస్త్రి నగర్లో ఉద్భవ్ పాఠశాలను చీఫ్ సెక్రటరీ శ్రీ కే .రామకృష్ణారావు, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్ లు బుధవారం నాడు ప్రారంభించారు. ప్రతిష్టాత్మకమైన మేనేజ్మెంట్ కళాశాలలో ఒకటైన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్, అహ్మదాబాద్ లో చదువుకున్న పూర్వ విద్యార్థులైన రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఎస్వి రమణమూర్తి, షణ్ముఖ, హరీష్ కుమార్, సీతారాం ,శ్రీ హర్షలు బోర్డు ట్రస్టీలుగా ఈ ఉద్భవ్ పాఠశాల ను ప్రారంభించారు. మురికివాడ ప్రాంతాల కు చెందిన బాల బాలికలకు విద్యను అందించాలని సదుద్దేశంతో ఈ పాఠశాల ద్వారా ఎల్కేజీ నుండి పదవ తరగతి వరకు నాణ్యమైన విద్యను భోధించనున్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శ్రీ రామకృష్ణారావు మాట్లాడుతూ.... పేద విద్యార్థుల జీవితాలలో వెలుగు నింపేందుకు నెలకొల్పిన ఈ పాఠశాల విజయవంతంగా కొనసాగాలని అభిలాషించారు. ప్రజలకు అందించే ఉత్తమ సేవ విద్య అని అభివర్ణించారు. తాను సైతం ఈ రకమైన పాఠశాలలో విద్యను అభ్యసించానని, విద్యార్థులలో ఉన్న సామర్థ్యాన్ని వెలికి తీసి వారికి చక్కటి భవిష్యత్తు ఇవ్వాలని సూచించారు. పేద విద్యార్థులకు సహాయపడేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలిపారు. డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్ మాట్లాడుతూ..... విద్యను అభ్యసించడానికి పేద గొప్ప తేడాను ఉండవని అందరిలోనూ ప్రతిభ ఉంటుందన్నారు. పురాణాలలో చెప్పినట్లు హనుమంతుని బలం తనకు తెలియనట్టుగా... విద్యార్థుల్లో ఉన్న ప్రతిభ ను ఉపాధ్యాయులు కనుగొని వారిని సరైన మార్గంలో నడిపించినట్లయితే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును అందించవచ్చు అన్నారు. పేద విద్యార్థుల కోసం ఐఐఎంఏ పూర్వ విద్యార్థుల సంఘం నెలకొల్పిన ఉద్భవ పాఠశాల పేద విద్యార్థుల జీవితాలలో వెలుగు నింపుతుందన్నారు. ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షులు శ్రీ ఆర్. రవి కుమార్ మాట్లాడుతూ....కొత్త ఫతేనగర్ క్యాంపస్ రసూల్‌పురా మరియు ఫతేనగర్ మురికివాడ ప్రాంతాల పిల్లలకు ఆశాకిరణంగా నిలుస్తుందనీ అభిప్రాయపడ్డారు. నాణ్యమైన విద్యను బోధించడం ద్వారా పేద ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతారని కొనియాడారు. శ్రీ శివకుమార్ మాట్లాడుతూ.... ఈ క్యాంపస్ ప్రారంభంతో, తెలంగాణ రాష్ట్ర బోర్డు సిలబస్ ప్రకారం ఎల్కేజీ నుండి 10వ తరగతి వరకు విద్యార్థులకు సేవలందించనున్నామన్నారు.విలువలతో కూడిన విద్యను బోధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఫండ్ రైజింగ్ కమిటీ చైర్మన్ టి. మురళీధరన్ ఉద్భవ్ పాఠశాలల విశిష్టతను తెలియజేశారు. ఉన్నత విద్య అర్థవంతమైన కెరీర్‌లను అందిస్తున్నాయన్నారు .కాగా, గతంలో నెలకొల్పిన ఉద్భవ పాఠశాలతో కలిపి ప్రస్తుతం1,086 మంది విద్యార్థులు , 55 మంది ఉపాధ్యాయులు , 3 ప్రధానోపాధ్యాయులు ,11 మంది సహాయక సిబ్బంది పనిచేస్తున్నారన్నారు. ఫతేనగర్ క్యాంపస్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో కోరమండల్, ఈ వై, సిగ్నోడ్, ఆర్బిఎల్ బ్యాంక్, నా కూడా కెమికల్స్ ప్రతినిధులతో పాటు శాంత కుమారి, వీరేశ్వర్, రంగా కోట, తిరుమల రావు లను చీఫ్ సెక్రటరీ, డిజిపిలు సన్మానించారు.

## ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం

- విద్యారంగంపై రాష్ట్ర ప్రభుత్వానిది సవతి తల్లి ప్రేమ
- ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు,కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ,కల్లూరు ధర్మేంద్ర



**ఉప్పల్ -నవభూమి:**తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు,జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని,రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ బుధవారం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర వ్యాపిత పాఠశాలు,జూనియర్ కళాశాలల బంద్ విజయవంతం అయిందని, కానీ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇప్పటికీ విద్యారంగంపై సవతి తల్లి ప్రేమను కనబరుస్తూ విద్యార్థులను మోసం చేస్తున్నదని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర లు ఆరోపించారు.బంద్ సందర్భంగా హిమాయత్ నగర్ లోని ప్రభుత్వ పాఠశాల,కాచిగూడాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థుల తరగతులను బహిష్కరించి, నినాదాలు చేస్తూ బంద్ ను విజయవంతం చేయడం జరిగింది,ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ,కల్లూరు ధర్మేంద్రలు సంయుక్తంగా మాట్లాడుతూ ప్రైవేట్,కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని అనేక సంవత్సరాలుగా విద్యార్థి, యువజన సంఘాలు పోరాటాలు చేస్తున్నా పాలకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రి లేకపోకడం వల్లనే విద్యారంగం కుంటుపడిందని,దీనికి ప్రధాన కారణం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవివేకమని వారు ఆరోపించారు.అదే విధంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ,ఎంఇఓ,డీఈఓ, తదితర పోస్టులను భర్తీ చేయాలని,ఇంటర్మీడియట్ కళాశాలల్లో అవినీతిని, గుర్తింపు లేని విద్యాసంస్థలపై చర్యలు,తీసుకోవాలని,ప్రభుత్వ ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న బోజన పథకాన్ని అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న 8వేల కోట్ల రూపాయల విద్యార్థుల ఉపకార వేతన బకాయిలను, బోధనా రుసుములను లను విడుదల చేయాలని,రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించి,నిధులు కేటాయించాలని, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు విడుదల చేయాలని, విద్యార్థులకు ఆర్టీసీ బస్సులో ఉచిత బస్ పాస్ సౌకర్యాన్ని కల్పించాలని,రాష్ట్ర ప్రభుత్వం నిర్దిష్ట ఉద్యోగ క్యాలెండర్ ను విడుదల చేయాలని, నిరుద్యోగ భృతి ఇవ్వాలని, యూత్ డిక్లరేషన్ ను ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీమాన్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ మహమూద్,వంశీ,అరుణ్, చెట్టుకింది శ్రీనివాస్, పాల్గొన్నారు.

# 26న బీఆర్ఎస్వీ కార్యకర్తలకు శిక్షణా తరగతులు





**ఉప్పల్ -నవభూమి:**డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.బీఆర్ఎస్ పార్టీ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి,ఈ నెల 26 వ తేదీన ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని మల్లాపూర్ డివిజన్ లో గల విఎన్ ఆర్ గార్డెన్ లో ఫంక్షన్ హాల్లో కేటీఆర్,హరీష్ రావు అధ్యక్షతన శిక్షణ తరగతులు నిర్వహిస్తారని వారు తెలిపారు,కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న విషప్రచారాలను తిప్పికొట్టేందుకు అవసరమైన విషయాలను బీఆర్ఎస్ విద్యార్థి విభాగానికి కేటీఆర్,హరీష్ రావులు తెలుపుతారుఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్ మాజీ కార్పొరేటర్ అంజయ్య, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్, ప్రవీణ్ ముదిరాజ్,నాగేశ్వర్ రావు, అరిటికాయల భాస్కర్, బేతాళ బాలరాజు,పిల్లి నాగరాజు,బీఆర్ఎస్ వి నాయకులు జై,కృష్ణ,సంపత్ ,దినేష్, అద్వైత్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జై జవాన్ కాలనీ షట్టర్లను పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ -నవభూమి:**డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని జై జవాన్ కాలనీ లో గల షటర్లనీ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరిశీలించారు.జీహెచ్ఎంసీ వారు ఖాళీ చేయాలని నోటీసులు రావడంతో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వారి అభ్యర్థన మేరకు అక్కడికి వెళ్లి పరిశీలించారు.జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ తో మాట్లాడి కొన్ని రోజుల పాటు యదావిధిగా షటర్లు నడిపేలా చూడాలని కోరడం జరిగింది.సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జై జవాన్ కాలనీ అధ్యక్షుడు తీరుమలయ్య,బీఆర్ఎస్ పార్టీ నాయకులు మహిపాల్ రెడ్డి కుమార స్వామి కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్‌లో బోనాలకు భారీగా ఏర్పాట్లు

- ఆలయాల వద్ద సౌకర్యాలకు రూ.30 లక్షల నిధుల మంజూరు
- కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ -నవభూమి:**ఉప్పల్ లో బోనాలకు భారీగా ఏర్పాట్లను చేయనున్నట్లుగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మహంకాళి,పోచమ్మ ఆలయాలతో పాటు ఇతర ఆలయాల వద్ద కూడా అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తామన్నారు.బోనాలను పురస్కరించుకొని డివిజన్ కు రూ. 30 లక్షల నిధులను మంజూరు చేయించినట్టుగా చెప్పారు.ప్రతి ఆలయం వద్ద లైట్లు,పారిశుద్ధ్యం, మంచినీరు,ఇతర అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తామన్నారు.బుధవారం పలు విభాగాల అధికారులతో కలిసి రజిత పరమేశ్వర్ రెడ్డి డివిజన్ లోని పలు ఆలయాలను సందర్శించి కల్పించాల్సిన సౌకర్యాలను గురించి చర్చించారు.ఈకార్యక్రమంలో ఈఈ హరిలాల్,డిఈ వెనీల్ గౌడ్,డిఈ చందన,ఏఈ రాజ్ కుమార్,ఎంటమాలజీ ఏఈ నరేష్ రెడ్డి,జిహెచ్ఎంసి ఎలక్ట్రికల్ డిఈ రవీందర్,ఆలయ కమిటీ సభ్యులు,బిక్కుమాల అంజయ్య,గుప్తా,ఈగ ఆంజనేయులు ముదిరాజ్, మహంకాళి దేవాలయ చైర్మన్, తేల్కల మోహన్ రెడ్డి,గొరిగే ఐలయ్య,గుజ్జు భాస్కర్, ఎర్ర నరసింహ,లింగంపల్లి రామకృష్ణ,సల్ల ప్రభాకర్ రెడ్డి, సుంకు శేఖర్ రెడ్డి,మంద మురళీకృష్ణ రెడ్డి,శాగా శేఖర్, శ్రీకాంత్ గౌడ్,గుమ్మడిల్లి కృష్ణ, మీనంపల్లి అండలు,మాశెట్టి రాఘవేంద్ర,అలుగుల అనిల్ కుమార్, మహంకాళి రాజు ముదిరాజ్,పూజారి హనుమంతు,అల్వాల్ భాస్కర్,వెంకటేష్ సెట్, మేనంపల్లి శ్రీశైలం,మేనంపల్లి సురేష్,బింగి దశరథ గౌడ్, మహంకాళి సాయిలు,కుశంగల సతీష్ ముదిరాజ్,సత్యనారాయణ, విజయ్ కుమార్,సతీష్ గౌడ్, నవీన్ గౌడ్,రంగుల శేఖర్,కావాలి రాము, స్వీట్ హౌస్ రాజు,గిరి ముదిరాజ్, కుమ్మరి సాయి,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వివేకానంద నగర్‌లో బోనాల వేడుకల్లో పిఏసి చైర్మన్ గాంధీ

- ఫలహారం బండీ ఊరేగింపులో పాల్గొన్న ఆరెకపూడి గాంధీ



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 23:** తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బోనాల పండుగను శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ కాలనీలో బోనాల ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఫలహారం బండీ ఊరేగింపు కార్యక్రమంలో గౌరవ పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వాదాలు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ..తెలంగాణ బోనాల పండుగ అనేది మన రాష్ట్ర సంప్రదాయాల గొప్పతనాన్ని చాటిచెప్పే ఉత్సవం అన్నారు. ప్రజలందరికీ బోనాల శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. అమ్మవారి ఆశీర్వాదాలతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రతి గుడికి బోనాల నిధుల మంజూరులో కృషి: బోనాల వేడుకలు అంగరంగ వైభవంగా జరగాలన్న ఉద్దేశంతో శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రతి దేవాలయానికి నిధులు మంజూరయ్యేలా ప్రత్యేకంగా కృషి చేసినట్టు గాంధీ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బోనాల నిర్వహణకు నిధులు మంజూరు చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. అన్ని మతాలకు సమానంగా గౌరవం: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని మతాల పండుగలను ఘనంగా జరుపుకునేందుకు కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారు అని గాంధీ కొనియాడారు. ప్రశాంత వాతావరణం కోసం ఏర్పాట్లు బోనాల సందర్భంగా ప్రతి గుడిలో మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్టు చెప్పారు. శాంతియుత వాతావరణంలో పండుగ జరగేందుకు సంబంధిత శాఖల సమన్వయంతో అన్ని చర్యలు తీసుకున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# తెలుగు సారస్వత పరిషత్ తెలంగాణ శాఖ నూతన కార్యవర్గం ఏర్పాటు

- అధ్యక్షులుగా కలిదిండి విశ్వనాథరాజు, ప్రధాన కార్యదర్శిగా చంద్రహాస్ ఇప్పలపల్లి
- భవిష్యత్ తరాలకు తెలుగు భాష గొప్పతనాన్ని అందించేందుకు పరిషత్ కట్టుబడి ఉంది
- నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన జాతీయ అధ్యక్షులు డాక్టర్ రాంప్రసాద్





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 22:** తెలుగు భాషా, సాంస్కృతిక పరిరక్షణకు విశేష కృషి చేస్తున్న జాతీయ తెలుగు సారస్వత పరిషత్, తమ తెలంగాణ శాఖకు నూతన కార్యవర్గాన్ని ప్రకటించింది. ఈ వివరాలను జాతీయ తెలుగు సారస్వత పరిషత్ కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ రాంప్రసాద్ వెల్లడించారు. నూతన కార్యవర్గంలో అధ్యక్షులుగా కలిదిండి విశ్వనాథరాజు, కార్యనిర్వాహక అధ్యక్షులుగా కాసాని వీరేష్ ముదిరాజ్ నియమితులయ్యారు. ఉపాధ్యక్షులుగా విద్య వెంకట్, యోగేష్ ప్రభు, ప్రధాన కార్యదర్శిగా చంద్రహాస్ ఇప్పలపల్లి, సంయుక్త కార్యదర్శిగా మంకర రాజు (ప్రజ్ఞ రాజు), కోశాధికారిగా సుధీర్ కాలనాథభట్ల బాధ్యతలు స్వీకరించనున్నారు. కార్యదర్శులుగా మధుసూదన రాజు, శైలజ మిత్ర, ఇందుకూరి సూర్యప్రభ, ఆమంచి నాగ పరిమళ, వాసర వేణి పరుశురాం ఎంపికయ్యారు. కార్యనిర్వాహక కార్యదర్శులుగా నాంపల్లి వెంకట సాయి, ప్రచార కార్యదర్శులుగా యులుసాని మోహన్ కుమార్, డాక్టర్ ఏవీఆర్ మూర్తి వ్యవహరిస్తారు. కార్యవర్గ సభ్యులుగా ఆదినారాయణ, నారు (కార్టూనిస్ట్), వారణాసి రాంప్రసాద్, సముద్రాల కిరణ్ నియమితులయ్యారు.గౌరవ సలహాదారులుగా సీనియర్ జర్నలిస్ట్ హేమ సుందర రావు మంగళాపురపు, జర్నలిస్ట్ దుర్గం రవీందర్, పొత్తూరి శ్యామల రాజు, కమలాపురపు విఠల్ రావు తదితరులు సేవలందించనున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ రాంప్రసాద్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి సాహిత్య, సాంస్కృతిక సేవలో అనుభవం గల పలువురిని ఎంపిక చేసుకున్నామని తెలిపారు. తెలుగు సాహిత్యాన్ని సమర్థవంతంగా ప్రోత్సహించడంతో పాటు, భవిష్యత్ తరాలకు తెలుగు భాష గొప్పతనాన్ని అందించేందుకు పరిషత్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. తెలుగు భాషా ప్రచారానికి సంబంధించి త్వరలో పలు వినూత్న కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. నూతన కార్యవర్గ సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

# ఓపెన్ నాలతో ప్రజలకు ఇబ్బందులు

- తవ్వి వదిలేసిన నాలతో ఎప్పుడు ఏమీ జరుగుతుందోననీ భయాందోళనలో ప్రజలు
- నెలలు గడుస్తున్నా పత్తాలేని హెచ్ఎండిఏ అధికారులు
- ఓపెన్ నాలా జర భద్రం



**కుత్బుల్లాపూర్ - జులై 23:(నవభూమి ప్రతినిధి)**దుండిగల్ మున్సిపల్ పరిధిలోని గండి మైసమ్మ చౌరస్తా సంతోష్ దాబా పక్కన హెచ్ఎండిఏ ఓపెన్ నాలా కోసం తవ్వి వదిలేదిలేసి నెలలు గడుస్తున్నా పూర్తికాలేదు. కాంట్రాక్టర్ మూలంగా తవ్వినగుంత రద్దీగా ఉండే ఈ ప్రాంతం వర్షపునీరునిండుతుండడతో వాహనదారులకు , పాదచారులు నడువాలంటే భయపడి పోతున్నారు. గుంతలో అప్పటి నుంచి పడిపోతున్న సంఘటనలు ఉన్నాయి. రోడ్డు ప్రక్కన ఉ న్న దుకాణదారులు మాట్లాడుతూ గుంతలో పడి హాస్పిటల్ పాలైయ్యారన్నారు అధికారులు ఇప్పటికైనా అధికారులు స్పందించి గుంతను పూడ్చి చేసి సమస్య తలెత్తే కుండా చూడాలనీ కోరారు. ఓపెన్ నాలను తవ్వి వదిలివేసి నా హెచ్ ఎం డి ఏఅధికారులు ఇప్పటికైనా స్పందించి రద్దీగా ఉండే ప్రాంతాన్ని పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

## 26న ప్రకృతి వైద్యం.. ఆరోగ్య సదస్సు



**ఉప్పల్ -నవభూమి :**ఈనెల 26న ప్రకృతి వైద్యం ఆరోగ్య సదస్సు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సిద్ధార్థ ప్రకృతి ఆరోగ్య కేంద్రం నిర్వాహకులు సయ్యద్ ఇమామ్, చింత రెడ్డి. వీరారెడ్డి, ఎం నరసయ్య లు తెలిపారు. బుధవారం వారు పోస్టర్ ను ఆవిష్కరించి మాట్లాడుతూ ప్రకృతి వైద్యాన్ని ప్రోత్సహించడానికి ఈ ఆరోగ్య సదస్సును ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ సదస్సుకు ప్రముఖ ప్రకృతి ప్రేమికుడు కవి జయరాజు, మోటివేటర్ దామోదర్ లతోపాటు ప్రముఖ ప్రకృతి డాక్టర్లు ఈ సదస్సు కు హాజరుకానున్నారని వారు వెల్లడించారు. అమీర్పేట మెట్రో స్టేషన్ సమీపంలోని వాసవి ఎంపీఎం గ్రాండ్ బిల్డింగ్ లో గల గ్రేటర్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్ కార్యాలయంలో ఈ సదస్సు ఉన్నట్లు వారు తెలిపారు. ఈ సదస్సుకు ఆరోగ్యాభిలాషులందరూ హాజరుకావాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ఎల్లమ్మతల్లి ఉత్సవాల్లో పాల్గొన్న ఎర్రబెల్లి సతీష్ రావు

### పీజేఆర్ నగర్‌లో తొట్టెల ఊరేగింపు



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 23 :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 124వ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్‌లో వాయుపుత్ర యూత్ ఆధ్వర్యంలో ఎల్లమ్మతల్లి తొట్టెల ఊరేగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. భక్తి శ్రద్ధల మధ్య నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానికులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తుల సందడితో ఊరేగింపు ప్రాంతమంతా శోభాయమానంగా మారింది. కార్యక్రమంలో రాములు గౌడ్, సాయి గౌడ్, మాధవరెడ్డి, చంద్రశేఖర్, కృష్ణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు పడతుండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ఆర్డీఓ శ్యామ్ ప్రసాద్

**కుత్బుల్లాపూర్ - జూలై 23:** వర్షాలు పడుతుండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆర్డీఓ శ్యామ్ ప్రసాద్ అన్నారు. బుధవారం దుండిగల్ మండలకార్యాలయంలో ఆర్డీఓ విలేకరులతో మాట్లాడుతూ వర్షాలు పడుతుడడంతో వర్షం నీరు నిలిచే చోటుకు ప్రజలు వెళ్ల వద్దన్నారు. కొంపల్లి ఉమామహేశ్వర కాలనీ గండి మైసమ్మ లోని 120కాలనీలోని డాక్టర్ బస్తీలో నివాసం ఉంటున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా అందుబాటులోఉండాలన్నారు.భౌరంపేట్ లోని సర్వే నెంబర్ 166/1/3లో ప్రైవేట్ వ్యక్తులు వేస్తున్నా రోడ్డు లో ప్రభుత్వ స్థలం 12గుంటల భూమి ఉండగా, రైతులు మాకు రోడ్డు కావాలని వినతిపత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. పూర్తి స్థాయి లో సర్వే చేసి, పూర్తి వివరాలను కలెక్టర్ కు అందజేయడం జరుగుతుందన్నారు. భౌరంపేట్ పరిధిలోని సింహపురి కాలనీ బలువాని కుంట,నాల కబ్జా సర్వే చేసి,బయటకు తీస్తామని న్నారు. ఆకులు బాబు సంధించిన గేస్ట్ హౌజ్ ను నోటీసుల జారీ చేసిన తర్వాత డిమాలిషన్ చేస్తా మని ఆర్డీఓ తెలిపారు.

## ఓఆర్ఆర్ ప్రైవేట్ పరం చేసినప్పుడు మౌనంగా ఎందుకు ఉన్నారు

- ఎమ్మెల్యే మాధవరంపై యువ నాయకుడు గాదె శివ చౌదరి విమర్శలు



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 23 :** గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్)ను ప్రైవేట్ పరం చేసినప్పుడు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఎక్కడ మాయమయ్యారు? అంటూ కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి యువ నాయకుడు గాదె శివ చౌదరి తీవ్రంగా ప్రశ్నించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ...కోకాపేట భూములు వేలం వేసినప్పుడు మీరు ఎక్కడికి వెళ్లారు? హెచ్ఎండీఏ పరిధిలోని బద్వేల్, నాగోల్ భూములు వేలం వెయ్యబడినప్పుడు ఎందుకు మౌనం వహించారు? అని ఆయన ప్రశ్నలు సంధించారు. గత పదేళ్లలో కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డులో రెండు గజాల స్థలాలను కూడా వదలకుండా కబ్జా చేశారని విమర్శించారు. రోడ్లపక్కన షెడ్లు వేసి ఒక్కొక్క దుకాణాన్ని రూ. 10 లక్షల చొప్పున అమ్మారని ఆరోపించారు. ఈ వ్యవహారాలన్నీ మీకు తెలియవా? అంటూ మండిపడ్డారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత మీపై ఉండగానే, మీ అనుచరుల ద్వారా ఆక్రమణలకు ప్రోత్సహించడమేమిటని నిలదీశారు. పిల్లి కళ్ళు మూసుకొని పాలు తాగితే ఎవరు చూడడం లేదనుకుంటే ఎలా? అంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. గత టీఆర్ఎస్, బీఆర్ఎస్ పాలనలో జరిగిన భూముల ఆక్రమణలు, హౌసింగ్ బోర్డు భూముల కబ్జాలు, చెరువుల కబ్జాలు స్థానిక ప్రజలకు తెలియవని మీరు భావిస్తే పొరపాటేనన్నారు. అప్పట్లో మౌనంగా ఉండి... ఇప్పుడు స్వేచ్ఛ వచ్చినట్లుగా మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. కేపీహెచ్బీ డివిజన్‌లోని గోపాల్‌నగర్‌లో పార్కుల స్థలాల కబ్జాలపై కూడా స్పందించకపోవడాన్ని శివచౌదరి తప్పుపట్టారు. బీఆర్ఎస్ వేసిన బానిస సంకెళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం తెంచి వేసిందన్నారు. ఇప్పుడు మీకు వచ్చిన ఆ స్వేచ్ఛను రాష్ట్రాభివృద్ధికి ఉపయోగించండని హితవు పలికారు. గతంలో మీరు చేసిన తప్పులను సరిదిద్దుకునే అవకాశం ఇప్పుడు ఉందన్నారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన బీఆర్ఎస్ పాలనను సవరించేందుకు, ప్రజల పక్షాన నిలిచి కాంగ్రెస్ ప్రభుత్వానికి సహకరించాలని గాదె శివ చౌదరి సూచించారు.

## బోనాల శోభాయాత్రలో పాల్గొన్న బండి రమేష్



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 23:** ఆషాఢ మాసం బోనాల పండుగ సందర్భంగా కూకట్పల్లి, శేరిలింగంపల్లి నియోజకవర్గాల్లోని వివిధ దేవాలయాల్లో ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ వివిధ ప్రాంతాల్లో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కూకట్‌పల్లి డివిజన్‌లోని ఏవీబీ పురం, అల్లాపూర్ డివిజన్‌లోని వివేకానంద నగర్, జూబ్లీహిల్స్ పరిధిలోని ఎర్రగడ్డ డివిజన్ సుల్తాన్ నగర్, శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ డివిజన్‌లో నిర్వహించిన అమ్మవారి పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన తొట్టేలా ఊరేగింపు ఉత్సవాల్లో కూడా ఆయన భాగస్వాములయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు, మేకల రమేష్, రమణ, సుదర్శన్, శివచౌదరి, వాసు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు పార్లమెంటరీ స్థాయీ సంఘం సమావేశానికి హాజరు



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 23:** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పెట్రోలియం, సహజవాయువు శాఖ పార్లమెంటరీ స్థాయీ సంఘం సమావేశానికి హాజరయ్యారు.ఢిల్లీలో బుధవారం సాయంత్రం జరిగిన సమావేశానికి సంఘం ఛైర్మన్ తర్కరే సునీల్ దత్తాత్రే అధ్యక్షత వహించారు. పెట్రోలియం,సహజ వాయువు ఉత్పత్తులు,వాటి ధరల హెచ్చుతగ్గులు, వినియోగదారుల అవసరాలు, వారికి అందుతున్న సేవలు, డిమాండ్,మరింత మెరుగైన, నాణ్యమైన సేవలను త్వరితగతిన అందించేందుకు ఇప్పుడు తీసుకుంటున్న, ఇకముందు చేపట్టవలసిన చర్యలు,ప్రమాదాలను అరికట్టేందుకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల గురించి సమావేశం చర్చించింది.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు పలు సూచనలు చేశారు,సలహాలిచ్చారు.సమావేశంలో పెట్రోలియం, సహజవాయువు శాఖకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.